




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

SAYURDAY 6TH SEPTEMBER 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 161 COST : 3\- KHAMMAM, TELANGANA

శనివారం 6 సెప్టెంబర్ 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 161 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం

బస్సులోయలో పడి 15మంది దుర్మరణం



# తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి



- -ఎన్నో సంస్కరణలు తీసుకుని రావాలి
- -ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ పడాలి
- -కేజ్రీవాల్ సంస్కరణ వల్లనే మూడోమారు సిఎం అయ్యారు
- -తానాఉః అలాగే కావాలని కోరుకుంటున్నా
- -గత పాలకులు విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేశారు
- -గురుపూజోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్

**హైదరాబాద్,సెప్టెంబర్5:** తెలంగాణకు నూతన విద్యా విధానం కావాలని,రావాల్సిన అసవరం ఉందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. విద్యాశాఖ అత్యంత ప్రాధాన్యతతో కూడుకున్నదని, విద్యాశాఖను స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రతిసమస్యను పరిష్కరిస్తున్నానని చెప్పారు. విద్యాశాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరముందని అన్నారు. విద్యారంగాన్ని గత ప్రభుత్వం వ్యాపారంగా మార్చుకుందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. గత ప్రభుత్వంలో నూతన నియామకాలు లేవని ఆరోపించారు. గొప్ప చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీ- మూతపడే పరిస్థితికి వచ్చిందన్నారు. హైదరాబాద్‌లోని మాదాపూర్ శిల్పకళావేదికలో నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలతో విద్యలో తెలంగాణ పోటీ- పడాలని సీఎం అన్నారు. తెలంగాణకు ఎడ్యుకేషన్ పాలసి కావాలని స్పష్టం చేశారు. ఆ పాలసీ పేద విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. ఢిల్లీ మాజీ సీఎం కేజీవ్రాల్ మూడో సారి సీఎం కావడానికి కారణం విద్యా రంగంలో ఆయన తెచ్చిన మార్పులే అని గుర్తు చేశారు. తాను కూడా అలా కావాలని అనుకుంటున్నట్లు-



# జిఎస్టీ సంస్కరణలతో రూ.3,700 కోట్ల నష్టం

## ఎస్‌బిఐ నివేదికలో అంచనా



**న్యూఢిల్లీ,సెప్టెంబర్5:** వస్తు సేవల పన్ను జీఎస్టీ రేట్ల తగ్గింపుతో ప్రభుత్వం రూ.3,700 కోట్ల ఆదాయం కోల్పోయే అవకాశం ఉందని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్‌బీఐ తాజా నివేదికలో తెలిపింది. జీఎస్టీ రేట్ల సవరణల వార్షిక ప్రభావాన్ని ప్రభుత్వం రూ.48 వేల కోట్లుగా అంచనా వేసినట్లు- రిపోర్ట్‌లో పేర్కొంది. వినియోగం, వృద్ధి పెరగడంతో నష్టం రూ.3,700 కోట్లకు పరిమితమవుతుందని, ఇది ఆర్థిక లోటుపై ఎటువంటి ప్రభావం చూపదని తెలిపింది. ఈనెల 3న జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 56వ సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న నాలుగు శ్లాబుల స్థానంలో రెండు శ్లాబుల విధానం తీసుకొచ్చారు. జీఎస్టీలో 12, 28 శాతం విభాగాలు తొలగించారు. విలాస వస్తువులపై 40 శాతం పన్ను విధించాలని నిర్ణయించారు.


# భారత్‌తో సంబంధాలు దిగజారాయి

## ట్రూత్‌లో ట్రంప్ వెల్లడి



# ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

## నలుగురు మావోల దుర్మరణం



ఛత్తీస్‌గఢ్,సెప్టెంబర్5: నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయి మృతి చెందారు. కాగా, ఈ ఘటన శుక్రవారంఉదయం దంతెవాడ- బీజాపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో చోటుచేసుకుంది. దంతెవాడ- బీజాపూర్ సరిహద్దుల్లో మావోయిస్టుల కదలికలపై పోలీసులకు సమాచారం అందడంతో

## బూత్ స్థాయి నుంచి పార్టీ

# బలోపేతం

కామారెడ్డి సభకు భారీగా ఏర్పాట్లు
ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంతే సిఎం
పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



## నేటి నిమజ్జనానికి

# భారీగా ఏర్పాట్లు

- ట్యాంక్‌బండ్ పరిసరాల్లో భారీగా బందోబస్తు
- విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు
- ఉదయం ఆరు నుంచి నిమజ్జనం ప్రారంభం
- ప్రధాన రూట్లలో ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగింపు
- చివరి రోజు ఖైరతాబాద్‌కు పోటెత్తిన జనం

హైదరాబాద్,సెప్టెంబర్5: వినాయక చవితి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కాగా ఏర్పాట్లు చేపట్టారు. ట్యాం బండ్ పరిసరాల్లో క్రేన్లు సిద్ధంగా ఉన్నాయి. పోలీసులు బందోబస్తు కోసం రంగంలోకి దిగారు. శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం ఉదయం 10 గంటల వరకు హైదరాబాద్‌లో నిమజ్జన కార్యక్రమం జరగనుంది. ఈ నేపథ్యంలో



# తెలంగాణకు నూతన విద్యావిధానం కావాలి

సీఎం చెప్పారు. తనకు కూడా రెండో సారి, మూడో సారి సీఎం కావాలని ఉంటుంది అన్నారు. తాను ఫార్మ్ హౌస్‌లో పడుకుని మిమ్మల్ని పని చేయమని చెప్పానని, డీజిల్ మెకానిక్ నేర్చుకుంటే ఉపయోగం ఏంటని, బెంజ్ కార్ల కాలంలో అని సీఎం ప్రశ్నించారు. అంబాసడర్ కారు కావాలంటే ఫార్మ్ హౌస్‌కు వెళ్ళాలని అన్నారు. విద్యార్థుల జీవితాల్లో మార్పులు తీసుకురావాలని యంగ్ ఇండియా స్కిల్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు ఏర్పాటు- చేశామన్నారు. విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. డ్రగ్స్ మహమ్మారి తాలూకా స్థాయికి చేరిందని అన్నారు. దీనిని అరికట్టడానికి ఈగల్ ఫోర్స్ ఏర్పాటు- చేశామని చెప్పారు. అందరం కలసి అద్భుతమైన తెలంగాణను నిర్మిద్దామని పిలుపునిచ్చారు. కేజీ టు- పీజీ అంటే గతంలో ఉన్న ప్రభుత్వానికి మీరు సంపూర్ణ మద్దతు అందించారు. కేజీ 2 పీజీ ఉచిత నిర్భంద విద్య అందిందా అని సీఎం ప్రశ్నించారు. మారుమూల ప్రాంతాల్లో స్కూల్స్ మూత పడ్డాయో లేదో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ నినాదాన్ని, ఉద్యమాన్ని ప్రతి గ్రామానికి తీసుకెళ్లింది టీచర్‌లని గుర్తు చేశారు. తెలంగాణ సాధనలో క్రియాశీలకంగా వ్యవహరించిన టీచర్‌లు గత పదేళ్లలో ఎన్ని సమస్యలను పరిష్కరించుకున్నారని సీఎం ప్రశ్నించారు. గత పాలకులకు ఉపాధ్యాయుల సమస్యలను ప్రరిష్కరించాలనే ఆలోచన రాలేదు... తమ ప్రభుత్వం వచ్చాకే వారి సమస్యలు పరిష్కారం అయ్యాయని చెప్పారు. ప్రజా ప్రతినిధుల ప్రైవేట్ వర్సిటీ-లు పెట్టు-కొని వ్యాపారం చేశారని, ప్రభుత్వ వర్సిటీల్లో గత ప్రభుత్వం నియామకాలు చేపట్టలేదని విమర్శించారు. ఓయూ మూత పడే పరిస్థితికి వచ్చిందని అన్నారు.

గురుపూజోత్సవ కార్యక్రమానికి రావడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతులు బోధిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్, కార్పొరేట్ స్కూళ్ల కంటే నాణ్యమైన విద్య అందిస్తామని ప్రతిజ్ఞ చేద్దాం. ఏటా 200 మంది టీచర్లను విదేశాలకు పంపి.. అక్కడి విద్యా విధానం అధ్యయనం చేసేలా ప్రోత్సహిస్తాం. దిల్లీలో కేజ్రీవాల్ రెండోసారి సీఎం కావడానికి ఆయన చేసిన విద్యాభివృద్ధే కారణం. నాకూ స్వార్థం ఉంది. టీ-చర్లు బాగా పని చేస్తే నేనూ రెండోసారి సీఎం అవ్వాలనుకుంటు-న్నా. మీతోపాటే నేనూ కష్టపడతా. నేను ఫామ్ హౌస్‌లో పడుకుంటా.. మళ్లీ సీఎంను చేయండి అని అనట్లేదు. విద్యాభివృద్ధి కోసం టీచర్లు ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తా. ఐటీఐలు అప్‌డేట్ చేసి అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా మార్చాం. ఏటీసీలో టాటా కంపెనీ కల్పించిన సదుపాయాలు చూస్తే నాకే మతిపోయింది. 140 కోట్ల మంది జనాభా ఉన్న భారత్.. ఒలింపిక్స్‌లో ఒక్క స్వర్ణం సాధించలేదు. దక్షిణ కొరియాలో ఒక్క యూనివర్సిటికి చెందిన వారే 16 స్వర్ణపతకాలు సాధించారు. మట్టిలో మాణిక్యాలను వెలికితీయండి. వారికి ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుంది. క్రీడల్లో రాణించిన క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్ డీఎస్పీ అయ్యారని రేవంత్ తెలిపారు. చాలా చోట్ల కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందడం లేదు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉపాధ్యాయులు క్రియాశీలక పాత్ర పోషించారు. ప్రతి గ్రామానికి జై తెలంగాణ నినాదాన్ని చేరవేసింది ఉపాధ్యాయులే. జయజయహే తెలంగాణ గీతాన్ని ఆలపించేలా చేశారు. రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయులు తమ సమస్యలను ఏ విధంగా పరిష్కరించుకున్నారు? నేనూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనే ఈ స్థాయికి వచ్చాను. గతంలో గురుపూజోత్సవం ఎప్పుడైనా జరిగిందా..? అందులో సీఎం పాల్గొన్నారా? తెలంగాణ పునర్నిర్మాణంలో టీ-చర్ల సహకారం కావాలి. పిల్లలు ఎక్కువ సమయం టీచర్ల వద్దే ఉంటారు. పిల్లలతో కలిసే టీచర్ల మధ్యాహ్న భోజనం చేయాలి. వర్సిటీలకు వీసీలను నియమించడానికి గత ప్రభుత్వానికి తీరిక లేదు. ప్రస్తుతం ప్రభుత్వం, టీ-చర్ల చొరవతో కొత్తగా 3 లక్షల మంది ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. ప్రైవేట్ స్కూళ్ల టీ-చర్ల కంటే.. ప్రభుత్వ టీచర్లకు నైపుణ్యం ఎక్కువ. వివాదాస్పదమైన విద్యాశాఖ తీసుకోవద్దని నాకు కొందరు సూచించారు. అయినా వినకుండా ఈ శాఖను నా వద్దే ఉంచుకున్నా అని రేవంత్‌రెడ్డి అన్నారు.

చాలా మంది ముఖ్యమంత్రులు ఫైనాన్స్, ఇరిగేషన్, రెవెన్యూ శాఖలను తమ దగ్గర పెట్టు-కుంటారు. కానీ తాను విద్యాశాఖను తన దగ్గర పెట్టు-కున్నట్లు- తెలిపారు. అత్యంత వివాదాస్పద శాఖ విద్యా శాఖ.. అది తనకు వద్దని పలువురు చెప్పారు... కానీ వివాదాస్పదం సంగతి చూద్దామనే తన దగ్గర పెట్టుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వాస్తవానికి విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమైన శాఖ అని.. అందుకే దానిని తాను పర్యవేక్షిస్తున్నట్లు- చెప్పారు. కొంత మంది అవగాహన రాహిత్యంతో ఈ శాఖకు మంత్రిని పెట్టమని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. విమర్శలకు ఒకటే మాట చెప్తున్నా... ఈ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసమే దీనిని తన దగ్గర పెట్టుకున్నట్లు- స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో గురుపూజోత్సవం జరిగిందా.. ఆ కార్యక్రమానికి అప్పటి ముఖ్యమంత్రి వచ్చారా అని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మీ లాంటి టీ-చర్‌లు చెప్పిన చదువు నేర్చుకునే ఈ స్థాయికి వచ్చానని ఆయన అన్నారు. ఉపాధ్యాయులను చిన్నచూపు చూసే ఆలోచన ప్రజాప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలలు ఎక్కువగా ఉన్న, తక్కువగా ఉన్న ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు ఉన్నారని, దీనికి కారణం అయితే తాను కావాలి లేదంటే ఉపాధ్యాయులు అయ్యి ఉండాలని అన్నారు. ప్రైవేట్ స్కూల్స్‌లో కన్నా ప్రభుత్వ స్కూల్ టీ-చర్‌లు అధికంగా చదువుకున్నవారు.. ఇకపై సర్కార్ స్కూల్స్‌లో పిల్లల నమోదు సంఖ్య పెరగాలని అన్నారు. స్కూల్స్‌లో మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని అందుకే ప్రతి ఏడాది రూ.130 కోట్ల సీఎస్ఆర్ నిధులు పాఠశాలలో క్లీనింగ్‌కు కేటాయించినట్లు- పేర్కొన్నారు. ఫుడ్

పాయిజన్‌తో విద్యార్థులు అస్వస్థతకు గురవడం తనకు బాధ కలిగిందని సీఎం అన్నారు. ఇకపై ఉపాధ్యాయులు కూడా విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని.. అప్పుడప్పుడు తాను కూడా వచ్చి మీతో, విద్యార్థులతో కలిసి భోజనం చేస్తానని సీఎం అన్నారు.

## నేటి నిమజ్జనానికి భారీగా ఏర్పాట్లు

ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేందుకు నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించారు. నగరవాసులు.. పోలీసులకు సహకరించి, ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. నిమజ్జనం కోసం 10 బేబీ పాండ్లు, 8 పోర్టబుల్ వాటర్ ట్యాంక్‌లు, 8 ఎక్స్‌కవేషన్ పాండ్లను ప్రభుత్వం ఏర్పాటు- చేసింది. నిమజ్జనం సమయం లో కరెంట్ పోకుండా, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ శాఖ పకడ్బందీ చర్యలు చేపట్టింది. 10 అడుగుల కంటే ఎక్కువ ఎత్తున్న విగ్రహాల వెంట ఒక విద్యుత్ శాఖ అధికారి ఉండనున్నారు. వినాయక నిమజ్జనం పోలీసులకు ఛాలెంజింగ్ అని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్ అన్నారు. నిమజ్జనం ఏర్పాట్లపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా ట్రాఫిక్ చాలా కీలకమని, అందుకే నెల ముందు నుంచే ఏర్పాట్లు- చేసినట్టు చెప్పారు. ఆర్‌అండ్‌బీ, సమాచారశాఖ, జీహెచ్‌ఎంసీ, ఆర్టీసీ, రవాణా, విద్యుత్ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. శనివారం ఉదయం 6గంటలకు ఖైరతాబాద్ గణేశ్ నిమజ్జనం ప్రారంభమై.. మధ్యాహ్నం 2గంటలకు పూర్తయ్యే అవకాశముంది. నిమజ్జన కార్యక్రమంలో సుమారు 10లక్షల మంది పాల్గొంటారని అంచనా. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు- చేశాం. 3,200 మంది ట్రాఫిక్ పోలీసులు రెండు షిఫ్టుల్లో పనిచేస్తున్నారు. నిమజ్జనంలో పాల్గొనే భక్తులు ప్రజారవాణాను ఎక్కువగా ఉపయోగించు

కోవాలని సీపీ తెలిపారు. గణేష్ నిమజ్జనాల కోసం నెల రోజుల ముందునుంచే రూట్ సర్వే చేసి ఆయా విభాగాలకు అవసరమైన సూచననలు ముందుగానే చేశామని తెలిపారు. విగ్రహాలు అమ్మే దూల్ పేట్ లాంటి ప్రాంతాల్లో కూడా ప్రణాళికా బద్ధంగా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చర్యలు తీసుకున్నట్లు- చెప్పారు. ఈ సారి వినాయక నిమజ్జనాలకు పది వేల పైగా టస్కర్ వాహనాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పది లక్షల మంది భక్తులు నిమజ్జనంలో పాల్గొనే అవకాశం ఉందని తెలిపారు. శనివార ఉదయం ఆరు గంటలకు బడా గణేష్ శోభాయాత్ర స్టార్ట్ అవుతుందని తెలిపారు. నాలుగో నెంబర్ క్రేన్ వద్ద 12 గంటల వరకు నిమజ్జనం పూర్తయ్యే అవకాశం ఉందన్నారు. బడా గణేష్ నిమజ్జనం చూడటానికి వచ్చేవారు వ్యక్తిగత వాహనాలు కాకుండా ప్రజా రవాణా వినియోగించాలని కోరారు. నిమజ్జనానికి వచ్చే వాహనాల కోసం ఎన్టీఆర్ స్టేడియం, కట్టమైసమ్మ దేవాలయం, పబ్లిక్ గార్డెన్స్, బుద్ధభవన్ వెనుక, ఆదర్శనగర్, బీఆర్కే భవన్, ఖైరతాబాద్ ::÷ూ స్టేషన్ తదితర ప్రాంతాలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు.

వినాయక విగ్రహాలు వచ్చే రూట్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని.. భక్తులు, వాహనదారులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. బాలాపూర్ నుంచి వచ్చే ప్రధాన శోభాయాత్ర చార్మినార్, అబిడ్స్, లిబర్టీ, ట్యాంక్ బండ్ మీదుగా నెక్లెస్ రోడ్ వైపు వెళ్తుందని తెలిపారు. ఆయా రూట్లో జనరల్ ట్రాఫిక్ అనుమతి ఉండదని చెప్పారు. ఇక సికింద్రాబాద్ నుంచి వచ్చే విగ్రహాలు ప్యాటీ-÷-న, పారడైజ్, రాణిగంజ్, కర్బలామైదాన్ నుంచి ట్యాంక్ బండ్ కు చేరుకుంటాయని చెప్పారు. టోలిచౌకీ, మెహిదీపట్నం నుంచి వచ్చేవి ఖైరతాబాద్ మీదుగా నెక్లెస్ రోడ్ చేరుకుంటాయని అన్నారు. టప్పచబుత్ర, ఆసిఫ్ నగర్ నుంచి వచ్చే విగ్రహాలకు ఎంజే మార్కెట్లోకి మాత్రమే అనుమతి ఉంటుందని తెలిపారు. నిమజ్జనం సందర్భంగా ప్రధాన నిమజ్జన రూట్లలో సాధారణ వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేయనున్నట్లు- తెలిపారు సీపీ జోయల్ డేవిస్. సౌత్ ఈస్ట్ జోన్ కేశవగిరి, చాంద్రాయణగుట్ట, మూసారాంబాగ్, చంచల్ గూడ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు మళ్లింపులు ఉంటాయని తెపారు. అలియాబాద్, మదీనా, నయాపూల్, ఎంజే మార్కెట్, దరుశిఫా ప్రాంతాలలో ట్రాఫిక్ ను మళ్లించనున్నట్లు- చెప్పారు. ఇదిలావుంటే శుక్రవారం కూడా ఖైరతాబాద్ వద్ద భక్తుల రద్దీ కొనసాగింది. మహాగణపతి దర్శనం నిలిపివేసినప్పటికీ శుక్రవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ నేపథ్యంలో గణనాథుడిని దూరం నుంచి చూసేందుకు నిర్వాహకులు అనుమతిస్తున్నారు. మరోవైపు శనివారం మహాగణపతి నిమజ్జనానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## ధరణి బాగోతాలు బయటకు రాకుడదనే దుర్మార్గం

### వీఏవో, వీఆర్‌వోల రద్దు వెనక అతిపెద్ద కుట్ర
### భూభారతతితో ధరణి దుర్మార్గాలకు పాతరేశాం
### జీపీవోలకు నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్5: ధరణి వివరాలు ప్రజలకు తెలియకూడదని గత ప్రభుత్వం వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించిందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే ధరణి తప్పులను భూభారతితో సరిచేశామని అన్నారు. లేకుంటే వారి దుర్మార్గాలు తెలిసేవి కావని అన్నారు. ధన, భూదాహంతో భూమిని చెరబట్టాలని ధరణి తీసుకొచ్చారు. వారి దోపిడీకి అడ్డుగా ఉన్నారని వీఆర్‌వో, వీఆర్‌ఏలను తొలగించారు. నిజానికి తెలంగాణలో అన్ని పోరాటాలు భూమి చుట్టూనే తిరిగాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. కొమురంభీమ్, చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, రావి నారాయణరెడ్డి తదితరులు భూమి కోసమే పోరాడారని తెలిపారు. భూమికి, తెలంగాణ ప్రజలకు మధ్య ఉన్న బంధం.. తల్లీబిడ్డకు ఉన్న సంబంధమన్న ఆయన.. భూమిని ఆక్రమించుకోవాలని చూసిన వారిని తెలంగాణ ప్రజలు తరిమికొట్టారన్నారు. గ్రామ పరిపాలన అధికారులకు నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సీఎం చేతులమీదుగా జీపీవోలకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉద్యమంలో రెవెన్యూ సిబ్బంది ఉవ్వెత్తున పాల్గొన్నారని అన్నారు. రాష్ట్ర సాధనలో రెవెన్యూశాఖ సిబ్బంది కీలకపాత్ర పోషించారని చెప్పారు. ఉద్యమంలో పాల్గొన్న సిబ్బందికి గత సీఎం మేలు చేస్తారని అందరూ ఆశించారని, కానీ ఆరోపణలు తట్టుకోలేక సిబ్బంది ఆత్మహత్య చేసుకున్నా గత ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. ప్రజలను దోచుకున్నది రెవెన్యూ ఉద్యోగులే అన్నట్లు గత ప్రభుత్వం చిత్రీకరించిందన్నారు. రెవెన్యూశాఖ కావాలని పొంగులేటి అడగలేదు. వారి సమర్థత గుర్తించి ఇచ్చాం. ధరణితో పట్టు-కున్న దరిద్రాన్ని.. భూభారతితో తొలగించే ప్రయత్నం చేశాం. ప్రజలకు రెవెన్యూ అధికారుల వల్ల సమస్యలు రాలేదు. ధరణి వల్లే సమస్యలు వచ్చాయి. ప్రజల సమస్యలు పరిష్కరించాలంటే జీపీవోలు అందుబాటులో ఉండాలి. సాదాబైనామాల సమస్యలను అధికారులు పరిష్కరించాలని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఏ చిన్న




లోపం లేకుండా అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేలా భూభారతి చట్టం తయారుచేశామని తెలంగాణ రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పేదవాడి భూములకు భరోసా ఇచ్చేలా ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. ధరణి ద్వారా ఏర్పడిన సమస్యలను గత ప్రభుత్వం పరిష్కరించలేదు. భూ భారతి చట్టం చేసే సమయంలో సీఎం నిద్రలేని రాత్రులు గడిపారు. మా ప్రభుత్వంలో అధికారులే ప్రజల వద్దకు వెళ్లి భూ సమస్యలు పరిష్కరించారు. ప్రజలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా సమస్యలు పరిష్కరించాం. చెప్పిన మాట వినలేదని గత ప్రభుత్వాధినేత గ్రామ రెవెన్యూ వ్యవస్థను రోడ్డున పడేశారు. కానీ, ప్రజాప్రభుత్వం మాత్రం గ్రామాల్లో రెవెన్యూ అధికారుల నియామకానికి శ్రీకారం చుట్టింది. డిసెంబర్ చివరిలో భూభారతి వెబ్‌సైట్‌లోని రికార్డులను ప్రింట్ తీసి ప్రదర్శిస్తాంఅని పొంగులేటి తెలిపారు.

## కల్వకుంట్లది కుటుంబ ఆస్తుల తగాదా

### తెలంగాణ వనరులను దోచుకున్నారు
### పంపకాల తగాదతోనే తాజా పరిస్థితులు
### మాజీమంత్రి కడియం శ్రీహరి ఆరోపణ

జనగామ,సెప్టెంబర్5: కల్వకుంట్ల కుటుంబంలో జరుగుతున్న గొడవలు ఆస్తికి సంబంధించినవే నని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాట్ కామెంట్స్ చేశారు. శుక్రవారం జనగామ జిల్లాలోని లింగాల గణపురం మండలం నవాబుపేట రిజర్వాయర్ నుంచి సాగునీటిని విడుదల చేశారు. అనంతరం కడియం శ్రీహరి మీడియాతో మాట్లాడారు. పదేళ్ల అధికారంలో కల్వకుంట్ల కుటుంబం తెలంగాణ వనరులను దోచుకుందని విమర్శించారు. ధరణిని అడ్డుపెట్టుకొని వేల ఎకరాల భూములు కబ్జా చేశారని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుపెట్టుకొని కేసీఆర్ కుటుంబం వేల కోట్ల రూపాయలు సంపాదించిందని ఆక్షేపించారు. వేల ఎకరాల భూములు, వేలకోట్ల రూపాయలు పంచుకునే క్రమంలో కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయని కడియం శ్రీహరి చెప్పుకొచ్చారు. కేసీఆర్ కుటుంబ గొడవలతో తెలంగాణ ప్రజలకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీకి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కూడా సంబంధం లేదని క్లారిటీ-ఇచ్చారు. తాను బీఆర్ఎస్ పార్టీకి



రాజీనామా చేయడానికి ప్రధాన కారణం కేసీఆర్ బిడ్డ లిక్కర్ కేసులో ఇన్వాల్వ్ అయినందుకేనని షాకింగ్ కామెంట్స్ చేశారు. కవిత లిక్కర్ కేసులో విచారణను ఎదుర్కోవడం అనేక రోజులు జైల్లో ఉండటం సరైన పద్ధతి కాదని తాను బయటకు వచ్చానని చెప్పుకొచ్చారు. అవినీతి డబ్బులను పంచుకోవడంలో వారి మధ్య జరిగిన గొడవే తప్పా.. మరి ఇంకా ఏం లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి విమర్శించారు.

## బూత్ స్థాయి నుంచి పార్టీ బలోపేతం

హైదరాబాద్,సెప్టెంబర్5:

బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కార్యకర్తలను కూడా పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కామారెడ్డిలో బహిరంగ సభ ఏర్పాటుకు సీఎం ఆదేశాలతో సన్నాహాలు చేస్తున్నట్లు చెప్పారు. వచ్చే ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోనే ముందుకు వెళ్తాం. ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్‌రెడ్డే మళ్లీ సీఎం అవుతారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను కలుపుకొని వెళ్తున్నాం. క్రమశిక్షణ విషయంలోనూ ఎక్కడా రాజీపడటం లేదు.

కాళేశ్వరంపై సీబీఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలి. సీబీఐలో కొంత లొసుగులు ఉన్నాయి. అది వాస్తవం అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నెల 15 వ తేదీకి పిసిసి పగ్గాలు చేపట్టి ఏడాది పూర్తి అయిందని, క్రమశిక్షణ విషయంలో కూడా ఎక్కడా రాజీపడలేదని తెలియజేశారు. బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేస్తున్నామని, కార్యకర్తలను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు. కాళేశ్వరంపై సిబిఐ విచారణ నిష్పక్షపాతంగా నిర్వహించాలని సూచించారు. సిబిఐలో కొంత లొసుగులు ఉన్నాయని అది వాస్తవం అని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముందుకు వెళతామని, ఎమ్మెల్యేలు కోరుకుంటే రేవంత్ రెడ్డే మళ్లీ సిఎం అవుతారని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు.

## భారత్‌తో సంబంధాలు దిగజారాయి

న్యూఢిల్లీ,సెప్టెంబర్5: భారత్- అమెరికా సంబంధాలపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇరు దేశాల మధ్య సంబంధాలు దిగజారాయనే భావంలో మాట్లాడారు. తాము భారత్, రష్యాలకు దూరమైనట్లే అని వ్యాఖ్యానించారు. షాంఘై సహకార సంస్థ సదస్సులో మోదీ, పుతిన్, జిన్‌పింగ్‌లు కలిసి ఉన్న ఫొటోను షేర్ చేసిన ట్రంప్.. ఆ మూడు దేశాలకు ఉజ్వల భవిష్యత్తు కలిగి ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. భారత్, రష్యాలను చైనాకు కోల్పోయినట్లు- కనిపిస్తోంది. ఆ మూడు దేశాలకు ఉజ్వల, సుసంపన్నమైన భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నానని ట్రంప్ తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ సోషల్‌లో వ్యంగ్యంగా పోస్టు పెట్టారు. ప్రతీకార సుంకాలతో ప్రపంచ దేశాలపై ట్రంప్ విరుచుకుపడుతున్న వేళ.. తియాన్‌జిన్ వేదికగా జరిగిన ఎస్‌సీవో సదస్సులో రష్యా, చైనా, భారత్ అధినేతలు ఒకే వేదికపై కనిపించారు. అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లపై చర్చించిన వీరు.. తామంతా ఏకతాటిపై ఉన్నట్లు- సంకేతాలిచ్చారు. వీరి సమావేశంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరిగింది. ట్రంప్ తీరువల్లే ఆ మూడు దేశాలు ఒక్కటయ్యాయనే వాదన కూడా అమెరికాలో వినిపించింది. ఈ నేపథ్యంలో మిత్ర దేశంగా ఉన్న భారత్ దూరమైనట్లు- ట్రంప్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

ప్రత్యేక దళాలు కూంబింగ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో రెండు వర్గాలు ఎదురుపడ్డాయి. దీంతో ఇరువైపులా కాల్పులు ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయి మరణించారు. సంఘటనా స్థలంలో ఆయుధాలు, బుల్లెట్లు-, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు భద్రతా దళాలు. ఈ ఎన్‌కౌంటర్ తర్వాత అక్కడ భద్రతను మరింత కట్టు-దిట్టం చేశారు. కాగా, మృతిచెందిన మావోయిస్టుల గుర్తింపు పనులు కొనసాగుతున్నాయి.

## శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం


కొలంబో,సెప్టెంబర్5: శ్రీలంకలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. దాదాపు 30 మంది ప్రయాణీకులతో వెళుతున్న బస్సు కొండపై నుంచి లోయలోకి పడిపోయింది. ఈ ప్రమాదం వల్ల 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. 16 మంది గాయాలపాలయ్యారని శుక్రవారం పోలీసు అధికారి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి స్థానికి పోలీసు అధికారి తెలిపిన వివరాల ప్రకారం.. 'కొలంబోకి తూర్పున 280 కిలోమీటర్ల దూరంలో వెల్లవాయ పట్టణానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. గురువారం రాత్రి ప్రయాణీకులతో వెళుతున్న బస్సు అదుపుతప్పి లోయలోకి పడిపోవడం వల్ల అక్కడిక్కడే 15 మంది ప్రయాణీకులు మృతి చెందారు. ఐదుగురు చిన్నారులతో సహా 16 మంది గాయాలపాలయ్యారని తెలిపారు. డ్రైవర్ బస్సును అతివేగంతో నడపడంతో అదుపుతప్పి మరొక వాహనాన్ని ఢీకొనడంతో కొండపై నుండి బోల్తాపడి లోయలోకి పడిందని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని చెప్పారు. లోయలో పడిన బస్సు పూర్తిగా ధ్వంసమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

## జిఎస్టీ సంస్కరణలతో రూ.3,700 కోట్ల నష్టం

జీఎస్టీ రేట్ల సవరణలతో బ్యాంకింగ్ రంగానికి వ్యయం తగ్గి, సానుకూల ప్రభావం ఉంటుందని రిపోర్ట్ పేర్కొంది. సవరణకు ముందు జీఎస్టీ రేట్లు- ఐదు శాతం, 12 శాతం, 18 శాతం, 28 శాతంగా ఉండేవి. దాదాపు 295 వస్తువుల జీఎస్టీ రేట్లు- 12 శాతం నుండి 5 శాతం లేదా సున్నాకు తగ్గడంతో ఆ విభాగంలో రి-టైల్ ద్రవ్యోల్బణం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25-30 బేసిస్ పాయింట్లు- తగ్గొచ్చని రిపోర్ట్ అంచనా. మొత్తం మీద రిటైల్ ద్రవ్యోల్బణం 2026-27 నాటికి 65-75 బేసిస్ పాయింట్లు- క్షీణించవచ్చని పేర్కొంది.

## ఖైరతాబాద్ గణపతికి రేవంత్ ప్రత్యేక పూజలు

హైదరాబాద్,సెప్టెంబర్5: ఖైరతాబాద్ మహాగణపతిని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. స్వామివారికి సీఎం ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. 71ఏళ్ల క్రితం గణేశ్ ఉత్సవ సమితి ఒకే ఒక్క అడుగు గణేశుడిని ప్రతిష్ఠించుకుని ఉత్సవాలను ప్రారంభించింది. దేశంలోనే గణేశ్ ఉత్సవాలకు ఖైరతాబాద్ ప్రసిద్ధి చెందింది. ఒక్కసారి నిర్వహణే కష్టమైన ఈరోజుల్లో ఎన్ని ఇబ్బందులు వచ్చినా వాటిని తట్టు-కుంటూ ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ సమితి ఉత్సవాలను కొనసాగిస్తోంది. గతంలో పీసీసీ అధ్యక్షుడిగా, ఇప్పుడు సీఎంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. రాష్ట్రంలో గణేశ్ మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించింది. ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎక్కడా సమస్యలు లేకుండా ఉత్సవాలను పూర్తిచేసుకున్నాం. ఉత్సవాలను విజయవంతంగా ముగించిన గణేశ్ ఉత్సవ సమితి సభ్యులను అభినందిస్తున్నా. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఉత్సవ సమితికి అన్ని విధాలుగా సహకారం అందిస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఖైరతాబాద్ మహా గణపతి శనివారం గంగమ్మ ఒడికి చేరనున్నాడు. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం ఖైరతాబాద్ వినాయకుడ్ని దర్శించుకున్నారు. బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. ఎన్ని కష్టాలు వచ్చినా.. నష్టాలు వచ్చినా అన్నింటిని భరించుకుంటూ ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ ఉత్సవాలను నిర్వహించినందుకు ఉత్సవ కమిటీ-లోని ప్రతీ ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. దేశంలో ఎక్కడా లేని విధంగా గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను నిర్వహించుకున్నాం. మహా గణపతి నిమజ్జనానికి ప్రభుత్వం తరఫున అన్ని ఏర్పాట్లు- పూర్తి చేశాము. మత సామరస్యానికి హైదరాబాద్ నగరం గొప్ప ఉదాహరణ. ఖైరతాబాద్ గణేష్ ఉత్సవాలు తెలంగాణకి మంచి పేరు తెచ్చి పెట్టాయని అన్నారు.



# పటిష్ట ఏర్పాట్ల మధ్య గణేష్ నిమజ్జనం.

**-రవాణాకు ఎలాంటి అవంతరాలు లేకుంటే నిబంధనలు ఏర్పాటు.**
**ఘట్ల వద్ద పోలీస్ నిఘ...జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కే కాన్.**

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ సెప్టెంబర్ 5**

గణేష్ నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కే కాన్ తెలిపారు. శుక్రవారం గణేష్ నిమజ్జనం సందర్భంగా జిల్లాలోని కేంద్రంలోని నిజం చెరువు, మరిపెడ మాకుల చెరువు , తొర్రూరు చెరువు తదితర నిమజ్జన ఘాట్ ల ను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ ఉదయం నుంచే గణేష్ నిమజ్జనం నిర్వహిస్తున్నటువంటి మహబూబాబాద్ నిజం చెరువు , మరిపెడ, తొర్రూరు లో నీ చెరువు , తదితర నిమజ్జన ఘాట్ లను స్వయంగా పరిశీలించినట్లు తెలిపారు . ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలు శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో జరిగేందుకు పోలీస్ శాఖ విస్తృతమైన బందోబస్తు ఏర్పాట్లు చేసింది. ఎస్పీ మాట్లాడుతూ గణేష్ విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి ట్రాఫిక్ నియంత్రణ , భద్రతా పరంగా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లలు, వృద్ధులు నిమజ్జనం కోసం వచ్చే సందర్భంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆదేశించారు. అదేవిధంగా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేందుకు అంబులెన్స్, రక్షణ బృందాలు సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు.ప్రజలందరూ పోలీసులకు సహకారాన్ని అందించాలని , ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో 100 డయల్ నంబర్‌కు కాల్ చేయగలరు లేదా సమీప పోలీసులను సంప్రదించగలరు. ఈ పవిత్ర వేడుకను సురక్షితంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని తెలియజేశారు.



ఈ సందర్భంగా తొర్రూర్ డీఎస్పీ క్రిష్ణ కిషోర్ , మహబూబాబాద్ సీఐ మహేందర్ రెడ్డి, మరిపెడ సీఐ రాజ్ కుమార్ ఎస్ఐ సతీష్ , తొర్రూరు , సీఐ గణేష్ ,ఎస్ఐ ఉపేందర్ గార్లు , బందోబస్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు సర్వేపల్లి ని ఆదర్శంగా తీసుకోవాలి...






## దేశాభివృద్ధిలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర..
## డాక్టర్ కాపా మురళీకృష్ణ

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వైరా/ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్ )**

భారతదేశానికి ఉపరాష్ట్రపతిగా రాష్ట్రపతిగా సామాన్య ఆచార్యునిగా బాధ్యతలు నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణ జీవితాన్ని ఉపాధ్యాయులు ఆదర్శవంతంగా తీసుకోవాలని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పిలుపు నిచ్చారు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్బు అధ్యక్షులు వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంలోని అన్ని మతాల గ్రంథాలను పరిశీలన దృష్టిలో చదివిన గొప్ప వ్యక్తి
రాధాకృష్ణ అని కొనియాడారు. సమాజంలో ఉపాధ్యాయుడికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. గురువులను సన్మానించినప్పుడే తల్లిదండ్రులను సరస్వతి దేవిని గౌరవించినట్లు ఉంటుందని ఆయన అన్నారు దేశాన్ని దశ నిర్దేశించే మేధావు లను తయారు చేసే శక్తి ఉపాధ్యాయులకే ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు సంస్కారాన్ని అలవరుచుకోవాలని ఆయన కోరారు తొలుత సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు పెనుగొండ
ఉపేందర్ రావ్ చారుగండ్ల కరుణాకర్ అమరం పోలూరి సనత్ కుమార్ కొదుమూరి వెంకటేశ్వర్లు గుండా ఇంద్రాణి రాయల శ్రీదేవి బండారు సరిత మిట్టపల్లి కళావతి మిట్టపల్లి సునీత ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉం ద్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు రీజన్ సెక్రెటరీ




పెనుగొండ ఉపేందర్ రావు మహిళ కోఆర్డినేటర్ మాదినేని సునీత క్లబ్ సెక్రెటరీ చెరుకూరు శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ చింతలపూడి వెంకటేశ్వరరావు మరికంటి రాంగోపాల్ ఏపూరి రాజారావు మిట్టపల్లి నాగేశ్వరావు
(గోల్డ్ )తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో మహా అన్నదానం..



## 12 లక్షల రూపాయల కరెన్సీ తో విఘ్నేశ్వరుడికి పూజలు..

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వైరా/సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా వైరా గాంధీచౌక్ లో శ్రీ లక్ష్మీ గణపతి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాగణపతి మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మిట్టపల్లి నాగి పాల్గొని ప్రారంభించారు పదో రోజు గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో గాంధీచౌక్లో ఉన్న విగ్నేశ్వరునికి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో 12 లక్షల 12 వేల పన్నెండు వందల 16 రూపాయల కరెన్సీ తో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిట్టపల్లి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో వినాయకుని పూజలో పాల్గొని ప్రతి ఒక్కరూ



భక్తి భావంతో మెలగాలని కులమతాలకతీతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని సంవత్సరానికి ఒకసారి ప్రతి భాద్రపద శుద్ధ చవితి నాడు వచ్చే వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల పండుగను ఊరువాడ ఏకమై కులాల కతీతంగా జరుపుకొని ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు అన్ని కుటుంబాలపై ఉండాలని కోరుకుంటున్నామని అన్నారు గత 12 సంవత్సరాలుగా గాంధీ చౌక్ లో వినాయక చవితి ఉత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ రామారావు బద్రి రంగా రమేష్
తేజ శ్రీ రామనేని శ్రీనివాసరావు మిట్టపల్లి వెంకటరమణ మిట్టపల్లి శివ నాగభూషణం కొప్పురావూరి ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

# బీద విద్యార్థినులకు కొండబోలు సురేష్ ఆర్థిక సహకారం:..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**

విద్యార్థినులు బాగా చదువుకొని ఆర్థికంగా
ఎదిగి మంచి ఉన్నత స్థితిలో ఉండాలని నలుగురికి ఉపయోగపడేలా సహాయ సహకారాలు అందించాలని ప్రవాస భారతీయులు కొండబోలు సురేష్ తమ సందేశాన్ని పంపటంతో పాటుగా ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం చిన్న మునగాల కు చెందిన ఎంటెక్ చదువుచున్న పాపగంటి నవ్య , ట్రిపుల్ ఐటీ లో బీటెక్ చదువుచున్న ముదిగొండ మండలం లక్ష్మీపురం కు చెందిన పెద్ద పొంగు నాగ అఖిల అనే ఇద్దరు బీద విద్యార్థినులకు వైరా మం సోమవరం కు చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు కొండ బోలు సురేష్ ఒక్కొక్కరికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.

ఈ ఆర్థిక సహాయాన్ని సోమవరం గ్రామానికి చెందిన బెజవాడ వీరభద్రరావు, ఉపాధ్యాయులు జివి సూర్యప్రకాష్ రావు ద్వారా ఈ ఆర్థిక సహాయాన్ని విద్యార్థుల తల్లి దండ్రులకు
శుక్రవారం వైరా లో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలకొండ సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు నాగబత్తిని భాస్కరరావు, ఉపాధ్యాయులు పెనుగొండ
ఉపేంద్ర రావు, ,పాలకుర్తి జాన్,తోట కూర రఘు,అంబేద్కర్ జూనియర్ కళాశాల
దమ్మపేట అధ్యాపకులు నరసింహారావు



# గణేష్ ఉత్సవ కమిటీలకు ఎంపి ఆర్థికసాయం..







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**

రఘునాథపాలెం : వినాయక చవితి సందర్భంగా రఘునాథపాలెం మండలంలోని శివాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన మూడు గణేష్ ఉత్సవ కమిటీలకు శుక్రవారం రాజ్యసభ సభ్యులు (ఎంపి) వద్ది రాజు రవిచంద్ర ఆధ్వర్యంలో ఒక్కో ఉత్సవ కమిటీకి రూ. ఐదు వేలు చొప్పున మూడు కమిటీలకు రూ.15 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ సాయాన్ని స్వయంగా రవన్న యూత్ సభ్యులు గణేష్ మండపాల వద్దకు వెళ్లి ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.
ఈ సహాయం అందజేయడానికి సహకరించిన
బిసి సంఘం మండల అధ్యక్షులు ఆకుల సురేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## శివ గణేష్ ఉత్సవ కమిటీ సంత బజార్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న..రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు





**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ వైరా సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**

శివ గణేష్ ఉత్సవ కమిటీ సంత బజార్ యూత్ ఆధ్వర్యంలో శుక్రవారంవైరా పట్టణం లో గణేష్ నవరాత్రులు పూజా కార్యక్రమం లో మరియు అన్నప్రాసద కార్యక్రమం లో పాల్గొన్న.... రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు వైరా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ రత్న గిరి పంది సైదులు ..వైరా పట్టణం లో 3 వ వార్డు సంత బజార్ నందు శ్రీ గణపతి నవరాత్రులు పూజా కార్యక్రమం లో మరియు అన్నప్రాసద కార్యక్రమం లో భక్తులు తో కలిసి కట్ల రంగారావు టిపిసిసి ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైరా పట్టణ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ రత్నగిరి పంది సైదులు ఏదునూరి శ్రీను (బుజ్జి) 3 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏదునూరి చిన్న కోటయ్య బాసటి రామారావు ఏదునూరి వెంకటేశ్వర్లు మంకెన నరసింహారావు ఏదునూరి రాము తెల్లగారపు సాయి ఏదునూరి దుర్గ ప్రసాద్ తాళ్లూరు నవీన్ ఏదునూరి నరసింహారావు మంకెన ఉపేందర్ ఏదునూరి అప్పారావు వడ్లమాని అఖిల్ ఏదునూరి సైదులు తెల్లగారపు రాము ఏదునూరి సురేష్ ఏదునూరి నరసింహారావు వడ్లమాని లకు ఏదునూరి పవన్ తాళ్లూరు వెంకన్న బాసటి ఆనంద్ ఏదునూరి లోహిత్ ఏదునూరి
చక్రి కాసుల గిరి కాసుల అయ్యప్ప పల్లగాని కారుణ్య మరియు కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు..

## తల్లాడ లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణనాధుని ఊరేగింపు..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ/ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్ )

తల్లాడ మండల కేంద్రంలో గురువారం
రాత్రి వివిధ సంఘాల గణేష్ ఉత్సవ కమిటీల నేతృత్వంలో జరిగిన వినాయక ఊరేగింపు అంగరంగ వైభవంగా కని విని ఎరగని రీతిలో జరిగింది. తల్లాడ పట్టణంలో వివిధ ప్రాంతాలలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఆయా కమిటీల నేతృత్వంలో రోజువారి ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలే కాకుండా వివిధ రకాల సాంస్కృతిక తదితర కార్యక్రమాలతో ఉత్సవ కమిటీలు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించడమే కాకుండా సాంస్కృతిక తదితర కార్యక్రమాలతో మానసిక ఉల్లాసాన్ని కూడా అందించాయి.ఆఖరి రోజు ప్రధాన ఘట్టమైన గణేష్ నిమజ్జన కార్యక్రమం అశేష భక్తజన సందోహంతో డిజె సాంగ్స్ తో కోలాట నృత్యాలతో జై బోలో గణేష్ మహారాజ్ కు అనే నినాదాలతో పట్టణ పురవీధులు ఆహ్లాదకర వాతావరణంతో ఆ గణనాధుని శోభాయాత్ర ఎంతో వైభవంగా అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నుండి ఆ సంఘ ప్రముఖులు నంబూరి మోహనరావు, అనుమోలు సర్వేశ్వరరావు, జవ్వాజి నగేష్,కేతేపల్లి భాస్కరరావు,లగడపాటి నెహ్రూ, కాశీ,సంతోష్, కనకయ్య,బాబు, శంకర్, నాగి, మణికంఠ,రామారావు తదితరులు పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీ నుండి పెరికే చిన్నబ్బాయి, కోడూరి రాము, షేక్ బాషా, సుధా నాయుడు, గోవిందరావు, ప్రభాకర్ రావు, నరసింహారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తే ప్రళయమే..

**బీసీ రిజర్వేషన్లు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో అమలు చేయాలి..**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి**






**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తే ప్రళయమేనని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూడేపల్లి కృష్ణమాచారి లు అన్నారు. ఖమ్మం నగరంలోని ఖానాపురంలో శుక్రవారం జరిగిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆ సంఘం జిల్లా అద్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి లు మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ లాగా అడ్డుకుంటే రాష్ట్రంలో ప్రళయం సృష్టిస్తామని హెచ్చరించారు. జనాభాలో 56శాతం ఉన్న ప్రజలకు న్యాయం చేయటం కోసం అందరూ సహకరించాలన్నారు. బిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఏ రాజకీయ పార్టీని వదిలిపెట్టమని, ఆ పార్టీలను బీసీలకు శాశ్వతంగా దూరం చేస్తామని, బీసీల సత్తా ఏంటో చూపిస్తామని హెచ్చరించారు. సంఘ నిర్మాణ కోసం ప్రతి బీసీ బిడ్డ ముందుకు రావాలని, ఫీజు రియంబర్స్మెంట్ ను కూడా పూర్తిస్థాయిలో అమలు చేయాలని లేకుంటే భవిష్యత్తులో పేద విద్యార్థులకు ఇబ్బందులు ఉంటాయన్నారు. బీసీ రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య ఉద్యోగ రంగాల్లో కూడా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం మసనం శివరామకృష్ణను జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ.. తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నిక చేసిన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కార్యనిర్వాహక అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేశారు. వారు ఏ కార్యక్రమం తలపెట్టిన విజయవంతం చేసేందుకు తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగనబోయిన పుల్లారావు, నగర అధ్యక్షులు గద్దె వెంకటరామయ్య, సీనియర్ నాయకులు బొడ్డు కృష్ణ, మోడేపల్లి వెంకటాచారి, ఎనుముల రాము యాదవ్, పద్మశాలి సంఘం జిల్లా నాయకులు రచ్చ శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, పులిపాటి సంపత్, గుడ్ల శ్రీను, దరిపల్లి సాంబయ్య, చందా వీరభద్రం, అమృతం మల్లికార్జున్, కమర్థపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి లడ్డు వేలం పాట లో భక్తుల ఉత్సాహం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆయా మండపాల వద్ద జరిగిన లడ్డు వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా వేలంపాటలో పాల్గొన్నారు. ఎన్ టి పి సి పారిశ్రామిక ప్రాంతంలో తొమ్మిది రోజుల పాటు జరిగిన గణపతి నవరాత్రి ఉత్సవాల అనంతరం చివరి రోజున శుక్రవారం గణేష్ నిమజ్జనం కోసం ప్రత్యేక పూజలు జరిపారు. తొమ్మిది రోజులు పూజల సందర్భంగా గణపతి వద్ద ఉంచిన లడ్డు కలశం తో పాటు వివిధ పూజా సామాగ్రిని గణేష్ ఉత్సవ కమిటీలు వేలంపాట వేశారు, ఎన్ టి పి సి పరిధిలోని టి టి ఎస్ కాలనీ వద్ద జరిగిన లడ్డు కోసం స్థానిక కాంట్రాక్టర్లు కాలనీవాసులు లడ్డు కోసం పోటీపడి కొనుగోలు చేశారు, అదేవిధంగా ఆంజనేయస్వామి టెంపుల్ లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డు కోసం భక్తులు పోటీపడి ఇండియన్ గ్యాస్ మధుసూదన్ రెడ్డి దక్కించుకున్నారు అదేవిధంగా మేడిపల్లి రోడ్డు, అన్నపూర్ణ కాలనీ కృష్ణ నగర్ కాలనీ పి టి ఎస్ కాలనీ గౌతమి నగర్ కాలనీలలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద లడ్డు వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పోటాపోటీగా వేలంపాటలో పాల్గొని లడ్డు తో పాటు పలుకు పూజ సామాగ్రిని తగ్గించుకున్నారు. లడ్డూల వేలంలో ఐదు వేల రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకు భక్తులు కొనుగోలు చేశారు.



# లడ్డు విజేత కొలుపుల మధూజ

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) సెప్టెంబర్ 05:**
మండల కేంద్రంలోని మిత్ర కాలనీ గణేష్ మండపం వద్ద ఏర్పాటు చేసిన లడ్డు లక్కీ డ్రాను శుక్రవారం స్థానిక ఎస్సై దూదిమెట్ల నరేష్ యాదవ్ చేతుల మీదుగా నిర్వహించగా లడ్డును కొలుపుల మధుజ దక్కించుకున్నారు. అదేవిధంగా విగ్నేశ్వరుని పట్టు పంచను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు దక్కించుకోగా మండపం వద్ద ఏర్పాటు చేసిన పుస్తకాలు,పెన్నులు తదితర వస్తువులను కూడా డ్రాలో వేయగా సోమ వెంకటరమణ,నునావత్ అంజయ్యలు మరికొందరు గెలుచుకున్నారు.ఈ డ్రాలో మొత్తం 111 మంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై చేతుల మీదుగా లడ్డును విజేత కుటుంబ సభ్యులు కొలుపుల రవి స్వరాజ్యంలకు మిత్ర కాలనీ సభ్యులు అందజేశారు. అలాగే గుండా వినయ్ వర్షిని,కొన్నె సతీష్ రమ, సూర సుధాకర్ కల్పన,సింగారం గణేష్ సంధ్య,తాటి రవి ప్రత్యూష,విగ్రహ దాత కరిమికొండ వెంకటేశ్వర్లు లక్ష్మి,తదితర కుటుంబ సభ్యులను ఎస్సై శాలువాలతో సత్కరించారు. అదేవిధంగా ఎస్ఐని కూడా మండపం నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిత్ర కాలనీవాసులు బెల్దే లచ్చన్న లలిత,మల్కాపురం సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ టి పి సి ఏరియాలో ఘనంగా గణనాథుడి శోభాయాత్ర



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా తొమ్మిది రోజులపాటు జరిగిన పూజల అనంతరం శుక్రవారం గణపతి విగ్రహాలను గోదావరి నదికి నిమజ్జనం కోసం శోభాయాత్రంగా తరలించారు. ఎన్టిపిసి పరిధిలోని పి టి ఎస్ కాలనీలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాన్ని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా గోదావరి నదికి తరలించారు అదేవిధంగా టి టి ఎస్ ఆంజనేయస్వామి దేవాలయంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహాన్ని భక్తులు కోలాటాలు నృత్యాలు చేస్తూ తరలించారు అదేవిధంగా కృష్ణ నగర్ కాలనీ రాధాకృష్ణ దేవాలయం నుండి గణపతి విగ్రహాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు, బృందావన్ కాలనీ, అన్నపూర్ణ కాలనీ, మేడిపల్లి రోడ్డు టిటిఎస్ కాలనీ లలో వాడవాడల ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను భక్తిశ్రద్ధలతో గోదావరి నదికి తరలించారు.



# గాయత్రి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రంలో అన్నదానం...



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
ఖమ్మం సహకార నగర్ ప్రాంతం నందు గాయత్రి మానసిక దివ్యాంగుల ప్రత్యేక శిక్షణ పునరావాస కేంద్రంలో శుక్రవారం ఉపాధ్యాయులు దినోత్సవం సందర్భంగా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మానసిక దివ్యాంగులకు సరియైన సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావాలని కోరారు. వారి పట్ల సమాజం చిన్నచూపు చూడకూడదు వారికి మానసిక ధైర్యం కల్పించాలని అవసరం ఉంది అని తెలిపారు. ఆర్థికంగా తీవ్రంగా ఇబ్బంది వున్నా మానసిక దివ్యాంగుల కోసం స్కూల్ నడిపి రోజు భోజనాలు సౌకర్యం కల్పిస్తున్న గాయత్రి మానసిక దివ్యాంగుల పునరావాస కేంద్రం బాధ్యులు నందిని ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు, నాయకులు దొన వన్ నాగరాజు , మరియు సంస్థ అధ్యక్షులు చట్టం నందిని లక్ష్మీనారాయణ , సైదులు, మంజుల తదితరులు పాల్గొన్నారు.




# పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 1000 భక్తులకు మహా అన్నదాన..

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
ఖమ్మం నగరంలోని శాంతినగర్ ఏరియాలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ వారిచే నిర్వహించబడుతున్న శ్రీ గణేష్ ఉత్సవాల్లో భాగంగా పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం జరిగింది.పల్లా కిరణ్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు.

ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అన్నదానం చేయడం నాకు ఎంతగానో ఇష్టమైన విషయం. అన్నదాన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించడం నాకు ఎంతగానో సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు ముఖ్యులు, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.





# చిరునవ్వులు చిందించాలి.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ సెప్టెంబర్ 5.**
చిరునవ్వులు చిందించాలని భారాస శాసనమండలి సభ్యులు తక్కలపల్లి రవీందర్ రావు, శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ సతీమణి పురపాలక సంఘ మాజీ చైర్పర్సన్ ఉమా మురళి నాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎల్ఐసి కార్యాలయం సమీపంలో భారాస జిల్లా సీనియర్ నాయకులు మంగలపెల్లి కన్నా తనయుడు డాక్టర్ సుమంత్ కన్నా చిరునవ్వు డెంటల్ సూపర్ స్పెసిలిటి హాస్పల్ ను ఎమ్మెల్సీ తక్కెళ్ళ పెల్లి రవీందర్ రావు, శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ సతిమని పురపాలక సంఘ మాజీ చైర్ పర్సన్ ఉమ మురళినాయక్ లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు చింత రమేష్, వైద్యులు చంద్రశేఖర రావు, రైతులు వివేక్, భారాస యువజన నాయకులు యాళ్ళ మురళీధర్ రెడ్డి, మంగళపల్లి రాజు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డ్ స్థాయిలో వినాయకుని వేలంపాట..

## లడ్డు ను దక్కించుకున్న నలజాల శ్రీనివాసరావు దంపతులు..



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ సెప్టెంబర్ 5 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలం కొత్త మిట్టపల్లి మెయిన్ సెంటర్ నందు నవరాత్రుల పూజలు అందుకున్న గణనాథని లడ్డు వేలం పాట హొరాహొరీగా జరిగినది ఈ లడ్డు పాటను గ్రామానికి చెందిన నలజాల శ్రీనివాసరావు- సుజాత దంపతుల కుమారుడు ఉదయ్- సౌమ్య దంపతులు 1,12,316 రూపాయలు లకు పన్నెండు కేజీల 12 %న్త్ర% ల లడ్డును కైవసం చేసుకున్నారు.. వీరికి కమిటీ సభ్యులు, పూజారిలా వేదమంత్రచరణలతో వేలం పాట లడ్డుని అందజేశారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# భక్తిశ్రద్ధలతో వినాయక నిమజ్జనం

**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 5 అక్షరం న్యూస్:**
మండల కేంద్రంలో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక నిమర్జన వేడుకలు ఘనంగా జరిగాయి నిమజ్జన వేడుకలను ప్రజలు యువత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు శుక్రవారం వినాయక మండపల్లో నిర్వాహకులచే వేద పండితులు పూజలు చేశారు సాయంత్రం 5 గంటల నుంచి డీజే పాటలతో ఊరేగింపు చేశారు వినాయక మండపాల వద్ద లడ్డు స్వామి వారి టెంకాయ కళశాలను వేలం పాటలను నిర్వహించారు ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు పండుగ వాతావరణం నెలకొంది



# ఆబాది జమ్మికుంటలో ఘనంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు..

**కరీంనగర్/ జమ్మికుంట/ సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్:**
అత్యంత భక్తి శ్రద్ధలతొ అబాది జమ్మికుంట మిలాద్ ఉన్ నబి పండుగ వేడుకలు జామా మసీదులో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మస్జిద్ ఇమామ్ మతిన్ మహమ్మద్ ప్రవక్త గురించి పలు విషయాలు తెలియజేశారు. అందరి సౌభాగ్యం, సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్ మతీన్, అన్వర్, అమ్జాద్, అఫ్జల్, ఖాజా ఖాన్, అబ్దుల్ హబీబ్, గౌస్ పాషా, ఖాజా భాయ్, ఇస్మాయిల్, అబ్దుల్లా, కబీర్, తాజుద్దీన్, అల్మాస్, రిజ్వాన్, సిరాజ్, మదర్సా పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.



## రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్**

:-కేసముద్రం మండలం స్థానిక అంబేద్కర్ సెంటర్లో రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము చేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న,రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ అధ్యక్షులు అజ్మీర రమేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము రోడ్డుకు లోతైన గుంతలు పడిన కూడా పూడ్చకపోవడం మూలంగా వాహనాలకమాన్ పట్టీలు వంగిపోతున్నాయని,విరిగి పోతున్నాయని అదేవిధంగా బ్రేకులు కూడా పేలవడం జరిగేటువంటి పరిస్థితి ఉన్నదని ఈ గుంతల మూలంగా వాహనాలకు నష్టం జరుగుతున్నదని తక్షణమే రోడ్డు గుంతలు పూడ్చాలని వారు అన్నారు. ప్రభుత్వానికి టాక్స్ రూపేనా డబ్బులు కట్టుతున్నారని రోడ్లు మాత్రం మరమ్మతులు చేయకపోవడం సమంజసం కాదని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అట్టి గుంతలు పూడ్చకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలియజేశారు. ఈనాటి ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నవారు. మాజీ అధ్యక్షులు బండి సంతోష్ ఉపాధ్యక్షులు కాసు సాయి,కార్యదర్శి బానోత్ యాకూబ్ నాయక్ కోశాధికారి కుడారి సాగర్ ఎండి అమీర్, కొమ్ము నరేష్, శ్రావణ్, రఘు, బోజ్యా, వినీత్, రాము, ఎండి నజీర్, బానోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుడికి వీడ్కోలు

**పలుకుతున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేయడంలో సహకరించిన వివిధ విభాగాల అధికారులకు,సిబ్బందికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (%ఊఅ%ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా విభాగం నుండి ఇందిర మహిళా శక్తి యూనిట్ లను ప్రోత్సహించడానికి అదర్శ స్లమ్ సమాఖ్య లో క్యాటరింగ్ సేవలు అందిస్తున్న దుర్గా మాత మహిళా స్వశక్తి సంఘం ద్వారా వినాయక నిమజ్జన విధులు నిర్వహించిన పోలీస్, మునిసిపల్ ,ఇతర విభాగాల సిబ్బందికి మధ్యాహ్నం 700 మందికి సాయంత్రం 1200 మందికి రెండు పూటలా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయించారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా ప్రిన్సిపాల్ పరిమి నవీన్



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్ :-**

కల్వల తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పరిమి నవీన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. విద్యలో నూతన సృజనాత్మక పద్ధతులలో బోధన,విద్యార్థులకు మోటివేషనల్ గైడ్ గా, వ్యవహరించటం,వ్యవహరిస్తూ,తెలుసుకున్న విషయాలను పాటిస్తూ, ఇంటర్,పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించుటకు వారి కృషి ఎంతో,బోధించటం,విద్యార్థుల సమగ్ర మూర్తిమత్వ అభివృద్ధికి శ్రమిస్తున్నందుకు గాను ఈ అవార్డును దక్కించుకున్నారు. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మాట్లాడుతూ పాఠశాల సర్వతోముఖాభివృద్ధిలో,విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ నేర్పించుటలోను ప్రిన్సిపల్ పరిమి నవీన్ పాత్ర ప్రముఖ మైనదనికొనియాడారు. ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందనలు తెలిపారు. గ్రామస్తులు ఎస్ఎంసి మాజీ చైర్మన్ పిచ్చయ్య, కాంగ్రెస్ అధ్యక్షులు గండి శ్రీనివాస్, దినేష్, అశోక్ అమ్మ ఆదర్శ పాఠశాల, శారద, మాజీ చైర్మన్ శిరీష,తదితరులు అభినందించారు.

## శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్ :-**

మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి చాలా ఉన్నతమైందని,వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో పాటు, దేశ భవిష్యత్తు కూడా ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలి

**ప్రజలందరూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి -నిమర్జన ప్రక్రియకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు.**

**ఘనంగా గణేష్ నిమర్జన ఏర్పాట్లు.. - పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 5 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద శు క్రవారం రోజున గణపతి నిమజ్జన వేడుకలను మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ గారితో, పోలీస్ యంత్రాంగంతో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి ఎంతో నిష్టతో నవరాత్రులు పూజలు నిర్వహించిన గణనాథుడిని భారీ క్రేన్ ద్వారా పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వేదపండితులు వేదమంత్రాలతో గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని ఘనంగా ఆశీర్వాదించి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు జరుపుకొని నేడు నిమజ్జనం కార్యక్రమాలను జరుపుకుంటున్నారన్నారు. ఇట్టి నిమజ్జన వేడుకల్లో ప్రజలు సమయపాలన పాటించి నియమ నిష్ఠలతో ప్రశాంత వాతావరణంలో నిమర్జన వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. పెద్దపల్లి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్టపై నిమజ్జన వేడుకలకు సర్వం సిద్ధం చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు పెద్దపల్లి సబ్ డివిజన్లోని పోలీసు బలగాలను అణువణునా మోహరించి పకడ్బందీ ఏర్పాట్లు చేశారన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ శాఖ సర్వం సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ నుండి భారీ క్రేన్లను తెప్పించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా నిమజ్జనానికి పూర్తి ఏర్పాట్లు చేశామని ఈ సౌకర్యాలను ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు పెద్దపల్లి ఏసీపీ, సీఐ,ఎస్ఐ లు మరియు విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ శాఖ అధికారులు మరియు మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిఖని చౌరస్తాలో వినాయక విగ్రహాలకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే దంపతులు





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గోదావరిఖని చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం వినాయక నిమజ్జనం సందర్భంగా వివిధ డివిజన్ నుంచి వస్తున్న వందలాది వినాయక విగ్రహాలకు రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ దంపతులు ఘనంగా స్వాగతం పలికారు. విశ్వహిందూ పరిషత్ ఏర్పాటుచేసిన స్వాగత వేదిక వద్ద నుంచి పలువురు ప్రముఖులు నలుమూలల నుంచి వస్తున్న వినాయక విగ్రహాలకు కొబ్బరికాయ కొట్టి స్వాగతం పలికారు. గోదావరిఖని చౌరస్తాలో వేలాదిమంది ఈ వేడుకలు చూడడానికి తరలివచ్చారు. రామగుండం శాసనసభ్యులు దంపతులు పూజలు నిర్వహించారు అనంతరం మక్కాన్సింగ్ వినాయక విగ్రహాల ముందు నృత్యం చేశారు. ఎంతో అందంగా అలంకరించిన వినాయక విగ్రహాల నిర్వాహకులు మేళతాళాలతో బయలుదేరి చౌరస్తాకు చేరుకున్నారు. పిల్లా పెద్ద మహిళలు తేడా లేకుండా కోలాటాలు వాడి నృత్యాలు చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి టిఆర్ఎస్ నాయకులు హరీష్ రెడ్డి తదితరులు వినాయకులకు స్వాగతం పలికారు. గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు దాడి శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోదావరిఖని ఏసిపి రమేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ర్యాలీల అనంతరం గోదావరి నదిలో వినాయకుల నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది.





# రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్**

:–కేసముద్రం మండలం స్థానిక అంబేద్కర్ సెంటర్లో రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమము చేయడం జరిగింది.ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న,రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ అధ్యక్షులు అజ్మీర రమేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము రోడ్డుకు లోతైన గుంతలు పడిన కూడా పూడ్చకపోవడం మూలంగా వాహనాలకమాన్ పట్టీలు వంగిపోతున్నాయని,విరిగి పోతున్నాయని అదేవిధంగా బ్రేకులు కూడా పేలవడం జరిగేటువంటి పరిస్థితి ఉన్నదని ఈ గుంతల మూలంగా వాహనాలకు నష్టం జరుగుతున్నదని తక్షణమే రోడ్డు గుంతలు పూడ్చాలని వారు అన్నారు.ప్రభుత్వానికి టాక్స్ రూపేనా డబ్బులు కట్టుతున్నారని రోడ్లు మాత్రం మరమ్మతులు చేయకపోవడం సమంజసం కాదని వారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అట్టి గుంతలు పూడ్చకపోతే దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు తెలియజేశారు. ఈనాటి ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నవారు.మాజీ అధ్యక్షులు బండి సంతోష్ ఉపాధ్యక్షులు కాసు సాయి,కార్యదర్శి బానోత్ యాకూబ్ నాయక్ కోశాధికారి కుడారి సాగర్ ఎండి అమీర్, కొమ్ము నరేష్, శ్రావణ్, రఘు, బోజ్య, వినీత్, రాము, ఎండి నజీర్, బానోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయ ఆవరణలో ప్రతిష్టించిన గణనాధుడికి వీడ్కోలు

**పలుకుతున్న అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణ శ్రీ**



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేయడంలో సహకరించిన వివిధ విభాగాల అధికారులకు,సిబ్బందికి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (%ఊఅ%ఎఫ్ ఎ సి ) జె.అరుణ శ్రీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మెప్మా విభాగం నుండి ఇందిర మహిళా శక్తి యూనిట్ లను ప్రోత్సహించడానికి అదర్శ స్లమ్ సమాఖ్య లో క్యాటరింగ్ సేవలు అందిస్తున్న దుర్గా మాత మహిళా స్వశక్తి సంఘం ద్వారా వినాయక నిమజ్జన విధులు నిర్వహించిన పోలీస్, మునిసిపల్ ,ఇతర విభాగాల సిబ్బందికి మధ్యాహ్నం 700 మందికి సాయంత్రం 1200 మందికి రెండు పూటలా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయించారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయినిగా ప్రిన్సిపాల్ పరిమి నవీన్



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్ :–**

కల్వల తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పరిమి నవీన్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. విద్యలో నూతన సృజనాత్మక పద్ధతులలో బోధన,విద్యార్థులకు మోటివేషనల్ గైడ్ గా, వ్యవహరించటం,వ్యవహరిస్తూ,తెలుసుకున్న విషయాలను పాటిస్తూ, ఇంటర్,పదవ తరగతి లో అత్యధిక మార్కులు సాధించుటకు వారి కృషి ఎంతో,బోధించటం,విద్యార్థుల సమగ్ర మూర్తిమత్వ అభివృద్ధికి శ్రమిస్తున్నందుకు గాను ఈ అవార్డును దక్కించుకున్నారు.వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, మాట్లాడుతూ పాఠశాల సర్వతోముఖాభివృద్ధిలో,విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ నేర్పించుటలోను ప్రిన్సిపల్ పరిమి నవీన్ పాత్ర ప్రముఖమైనదనికొనియాడారు.ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందనలు తెలిపారు. గ్రామస్తులు ఎస్ఎంసి మాజీ చైర్మన్ పిచ్చయ్య, కాంగ్రెస్ అధ్యక్షులు గండి శ్రీనివాస్, దినేష్, అశోక్ అమ్మ ఆదర్శ పాఠశాల, శారద, మాజీ చైర్మన్ శిరీష,తదితరులు అభినందించారు.

# శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**మహబూబాబాద్ /కేసముద్రం /సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్ :–**

మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ ఉపాధ్యాయులను సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల వృత్తి చాలా ఉన్నతమైందని,వారిని గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో పాటు, దేశ భవిష్యత్తు కూడా ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం జరుపుకోవాలి

**ప్రజలందరూ ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి –నిమర్జన ప్రక్రియకు సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు.**

**ఘనంగా గణేష్ నిమర్జన ఏర్పాట్లు.. – పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**





**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 5 అక్షరం న్యూస్**

పెద్దపల్లి పట్టణంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద శుక్రవారం రోజున గణపతి నిమజ్జన వేడుకలను మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ గారితో, పోలీస్ యంత్రాంగంతో మరియు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి ఎంతో నిష్టతో నవరాత్రులు పూజలు నిర్వహించిన గణనాథుడిని భారీ క్రేన్ ద్వారా పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణా రావు నిమజ్జనం కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం వేదపండితులు వేదమంత్రాలతో గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారిని ఘనంగా ఆశీర్వాదించి సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో తొమ్మిది రోజులు జరుపుకొని నేడు నిమజ్జనం కార్యక్రమాలను జరుపుకుంటున్నారన్నారు. ఇట్టి నిమజ్జన వేడుకల్లో ప్రజలు సమయపాలన పాటించి నియమ నిష్ఠలతో ప్రశాంత వాతావరణంలో నిమర్జన వేడుకలు నిర్వహించుకోవాలని కోరారు. పెద్దపల్లి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు కట్టపై నిమజ్జన వేడుకలకు సర్వం సిద్ధం చేశామన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ వారు పెద్దపల్లి సబ్ డివిజన్లోని పోలీసు బలగాలను అణువణునా మోహరించి పకడ్బందీ ఏర్పాట్లు చేశారన్నారు. విద్యుత్ అంతరాయం ఏర్పడకుండా విద్యుత్ శాఖ సర్వం సిద్ధం చేసిందని పేర్కొన్నారు. సింగరేణి కోల్ మైన్స్ నుండి భారీ క్రేన్లను తెప్పించి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా నిమజ్జనానికి పూర్తి ఏర్పాట్లు చేశామని ఈ సౌకర్యాలను ప్రజలందరూ వినియోగించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప మరియు పెద్దపల్లి ఏసీపీ, సీఐ,ఎస్ఐ లు మరియు విద్యుత్ శాఖ అధికారులు, మున్సిపల్ శాఖ అధికారులు మరియు మాజీ కౌన్సిలర్లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 05 అక్షరం న్యూస్**

స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్ నగర్ చౌరస్తా వద్ద గల సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహానికి ఉపాధ్యాయులతో మరియు స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు పెద్దపల్లి ఎమ్మెల్యే అనంతరం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి మరియు ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రజలకు తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు తదుపరి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు ఎమ్మెల్యే ప్రశంసా పత్రాలను అందజేశారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ సంఘం సభ్యులు మండల విద్యాధికారులు ఉపాధ్యాయులు మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# గోదావరిఖని చౌరస్తాలో వినాయక విగ్రహాలకు స్వాగతం పలికిన ఎమ్మెల్యే దంపతులు





జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ గోదావరిఖని చౌరస్తాలో శుక్రవారం సాయంత్రం వినాయక నిమజ్జనం సందర్భంగా వివిధ డివిజన్ నుంచి వస్తున్న వందలాది వినాయక విగ్రహాలకు రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ దంపతులు ఘనంగా స్వాగతం పలికారు. విశ్వహిందూ పరిషత్ ఏర్పాటుచేసిన స్వాగత వేదిక వద్ద నుంచి పలువురు ప్రముఖులు నలుమూలల నుంచి వస్తున్న వినాయక విగ్రహాలకు కొబ్బరికాయ కొట్టి స్వాగతం పలికారు. గోదావరిఖని చౌరస్తాలో వేలాదిమంది ఈ వేడుకలు చూడడానికి తరలివచ్చారు. రామగుండం శాసనసభ్యులు దంపతులు పూజలు నిర్వహించారు అనంతరం మక్కాన్సింగ్ వినాయక విగ్రహాల ముందు నృత్యం చేశారు. ఎంతో అందంగా అలంకరించిన వినాయక విగ్రహాల నిర్వాహకులు మేళతాళాలతో బయలుదేరి చౌరస్తాకు చేరుకున్నారు. పిల్లా పెద్ద మహిళలు తేడా లేకుండా కోలాటాలు వాడి నృత్యాలు చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమాలలో బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి టిఆర్ఎస్ నాయకులు హరీష్ రెడ్డి తదితరులు వినాయకులకు స్వాగతం పలికారు. గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు దాడి శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గోదావరిఖని ఏసిపి రమేష్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. ర్యాలీల అనంతరం గోదావరి నదిలో వినాయకుల నిమజ్జనం ప్రశాంతంగా జరిగింది.

# జీఎస్టీ తగ్గింపుతో మోడీ చిత్రపటానికి పాలాభిషేకం..!

## సామాన్య మధ్యతరగతి కుటుంబాల్లో సంబరాలు..! -బిజేపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి

**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**



స్థానిక మార్కండేయ కాలనీలోని లక్ష్మీనగర్ మండల అధ్యక్షులు లిఊరగొండ అపర్ణలి ఆద్వర్యంలో జీఎస్టీ తగ్గింపును పురస్కరించుకుని శుక్రవారం ప్రధానమంత్రి మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజేపి రామగుండం ఇంచార్జ్ లికందుల సంధ్యారాణిలి హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు.. . ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి వారి నాయకత్వంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న ఆర్థిక సంస్కరణలను ఈ సందర్భంగా ప్రశంసించారు...కందుల సంధ్యారాణి మాట్లాడుతూ "ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో అమలవుతున్న జీఎస్టీ సంస్కరణలు సాధారణ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ, వ్యాపార వర్గాలకు ఊరటనిస్తున్నాయి అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలపరచడంలో మోదీ గారి విజన్ కీలకపాత్ర పోషిస్తోంది అన్నారు. ఈ నిర్ణయం ద్వారా ప్రజలకు నేరుగా లాభం చేకూరుతుంది అని అన్నారు. "గత దశాబ్ద కాలంగా మోదీ ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత ఆర్థిక సంస్కరణలు దేశానికి కొత్త దిశను చూపించాయి అన్నారు. ముఖ్యంగా జీఎస్టీ తగ్గింపులు పన్ను నిర్మాణాన్ని సులభతరం చేసి, చిన్న వ్యాపారులు మరియు సాధారణ కుటుంబాలకు ఉపశమనాన్ని కలిగిస్తున్నాయని అని పేర్కొన్నారు....క్యాన్సర్ మరియు అరుదైన వ్యాధులపై జీఎస్టీ జీరో పర్సెంట్ చేసి నిరుపేద కుటుంబాలకి మోడీ గారు అండగా నిలిచారని అన్నారు...ఈ కార్యక్రమంలో మెరుగు శ్రీనివాస్,అందెరాజ్ కుమార్ చారి,కందుల పోచం, జక్కన బాలు,జక్కన సమ్మయ్య, రాజలక్ష్మి,సిలారపు కళ్యాణ్, వంశీ,సాయి ,కృష్ణ,శివ,కర్నాకర్, దివ్యా,స్వాప్ని, ప్రిన్సి, బాగ్య,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినం సందర్భంగా " ఉపాధ్యాయ దినోత్సవాన్ని " పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం వారు ఉత్తమ ఉపాధ్యాయులు గద్దం జగదీశ్వర్, ఆంగ్లం సబ్జెక్ట్ ఉపాధ్యాయులుగా మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల దుర్గయ్యపల్లె లో పనిచేస్తున్న జగదీశ్వర్ సేవలను కొనియాడుతూ స్థానిక లయన్స్ భవన్లో ఘన సన్మానం చేశారు. ఆంగ్లం సబ్జెక్ట్ జిల్లా రిసోర్స్ పర్సన్ గా, డిజిటల్ లెసన్ ప్రెజెంటర్ గా ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, ట్రైనింగ్ ఇస్తూ క్వాలిటీ ఎడ్యుకేషనల్ ప్యూహాలను అమలు చేస్తున్న బోధన విధానాలను , విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే%-శీ%దుకు కృషి చేస్తున్న గద్ద%-శీ% జగదీశ్వర్ ను లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్, సెక్రటరీ ఎల్లప్ప, సారయ్య లతో పాటు లయన్స్ ప్రతినిధులు రాజేందర్, మల్లికార్జున్, బంక రామస్వామి, తదితరులు ఘనంగా సన్మానించారు.

## ఉపాధ్యాయునికి సన్మానం



**కాల్వశ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, సెప్టెంబర్ 5 అక్షరం న్యూస్:**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంబాల తిరుపతిని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మండల కేంద్రంలోని మార్కండేయ స్వామి దేవాలయ ఆవరణలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆడెపు శ్రీదేవి రాజు, మాదాసు సతీష్, సింగిల్ విండో వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ ఎంపీటీసీ బంగారు రమేష్, ఎనగంటి రవి, ఆడెపు శ్రీనివాస్, కాసర్ల శ్రీనివాస్,వొద్నాల రమేష్, గోలి సుధాకర్, శంకర్, రవి, వొద్నాల రాజయ్య తదితరులు ఉన్నారు.

## ఎన్టిపిసిలో ఒక చెట్టు -తల్లికి అంకితం కార్యక్రమం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

రామగుండం %c% తెలంగాణ ఎన్టిపిసి ఆధ్వర్యంలో "ఒక చెట్టు %-% తల్లికి అంకితం" పేరుతో శనివారం రామగుండం టౌన్షిప్లోని జీఎం బంగ్లా పరిసరాల్లో విస్తృత స్థాయిలో మొక్కలు నాటారు.కార్యక్రమాన్ని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చందన్ కుమార్ సమంత ప్రారంభించి ప్రతీకాత్మకంగా మొక్క నాటారు. అనంతరం జీఎం (ఆపరేషన్స్ %c% మెయింటెనెన్స్) ముఖుల్ రాయ్, జీఎం (ఆపరేషన్స్ %c% మెయింటెనెన్స్) మనీష్ అగర్వాల్, (ప్రాజెక్ట్) జీఎం బినోయ్ జోస్, హెచ్ఆర్ హెడ్ బిజోయ్ కుమార్ సిక్దర్తో పాటు ఇతర ఎన్టిపిసి అధికారులు, సిబ్బంది, యూనియన్ %c% సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.మొత్తం 120 మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణతో పాటు తల్లితనాన్ని గౌరవించడం అనే స్ఫూర్తిదాయక భావనను ఈ కార్యక్రమం ప్రతిబింబించింది.ఎన్టిపిసి తరఫున పచ్చదనం, పర్యావరణ సమతుల్యత, సమాజ భాగస్వామ్యంపై తమ అంకితభావాన్ని ఈ కార్యక్రమం మరోక్కసారి చాటిచెప్పింది. పరిశుభ్రమైన, హరిత భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని అధికారులు పిలుపునిచ్చారు.

## ఎన్టిపిసి టాండా థర్మల్ ప్లాంట్ మూసివేత -తగ్గిన ఉత్పత్తి సామర్థ్యం



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ప్రభుత్వ యాజమాన్యంలోని విద్యుత్ దిగ్గజం ఎన్టిపిసి లిమిటెడ్ ఉత్తరప్రదేశ్లోని టాండా థర్మల్ పవర్ స్టేషన్ స్టేజ్%-x% (ఒక్కొక్కటి 110 మెగావాట్ల సామర్థ్యం కలిగిన నాలుగు యూనిట్లు) కార్యకలాపాలను సెప్టెంబర్ 1, 2025 నుండి శాశ్వతంగా నిలిపివేసింది.సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ) అనుమతి అనంతరం ఈ ప్లాంట్ మూసివేశారు. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ ఎలక్ట్రిసిటీ బోర్డు ఆధ్వర్యంలో1980లో మొదటి దశలోని నాలుగు యూనిట్లకు భూమి పూజ జరిగింది. ఆ తర్వాత 90 నుంచి 98 వరకు 4 యూనిట్లు ఉత్పత్తి ప్రారంభించాయి. ఈ నాలుగు యూనిట్లను ఎన్టిపిసి 2000 సంవత్సరంలో స్వాధీనం చేసుకుంది. అనంతరం 660 మెగావాట్ల రెండు యూనిట్లు రెండవ దశ కింద నిర్మించారు. ప్రస్తుతం తండాలో 1320 మెగా వట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. తాండలోని మొదటి దశ 440 మెగావాట్ల యూనిట్లను మూసివేయడంతో దీని ఫలితంగా ఎన్టిపిసి యొక్క స్థాపిత సామర్థ్యం 82,926 మెగావాట్లకు తగ్గింది.ఎన్టిపిసి పాత బొగ్గు ఆధారిత యూనిట్లను మూసివేస్తూ, పునరుత్పాదక శక్తి వైపు తన దృష్టిని మరింతగా కేంద్రీకరించింది. ఇప్పటికే 2032 నాటికి 60 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యం సాధించాలనే లక్ష్యాన్ని సంస్థ ప్రకటించింది. 25 సంవత్సరాల పాత థర్మల్ యూనిట్లను మూసివేయాలని గత 2017 లోనే కేంద్రం ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఆదేశాలు జారీ చేసింది. అయితే అప్పుడు ఎఫ్ జి డి ఐ అమర్చడం ద్వారా పాత యూనిట్ లను పునరుద్ధరించారు.

## అర్ధరాత్రి ఫోన్ కాల్తో స్పందించిన ఎన్ టి పి సి పోలీసులు...





**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

అర్ధరాత్రి ఎటు తోచని స్థితిలో ఉన్న ఆ కుటుంబం 100 నెంబర్ కు డయల్ చేసి తమను ఆదుకోవాలని కోరడంతో పోలీసులు స్పందించి వారిని ఆదుకున్నారు. నేర సంఘటనలకు మాత్రమే స్పందించే పోలీసులు అర్ధరాత్రి రోడ్డుపై బాధపడుతున్న ఒక కుటుంబాన్ని ఆదుకొని ఆదర్శంగా నిలిచారు.ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 1.30గంటలకు మందమర్రికి చెందిన ఒక కుటుంబం ఆసుపత్రి పని నిమిత్తం హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా ఎన్టీపీసీ బి పవర్ హౌస్ గడ్డ దగ్గర వారి వాహనం పంచర్ అవ్వగా ఆ రాత్రి వారికి ఏం చేయాలో తోచగా వెంటనే డయల్ 100 కు కాల్ చేయగా ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్ సిబ్బంది కానిస్టేబుల్ నవీన్ రావు హోమ్ గార్డ్ రాజు వెళ్లి వారి టైర్ పంచర్ చేపించి వారిని ఆ రాత్రి అక్కడ నుండి క్షేమంగా మందమర్రి కి పంపించారు. డయల్ 100 రాగానే వెంటనే వెళ్లి సమస్యను పరిష్కరి%-శీ%చిన సిబ్బందిని ఉన్నత అధికారులు అభినందించారు.

## శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ గురు సేవాసమితి సమావేశం







**మహబూబాబాద్/కేసముద్రం /సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్ :**

-కేసముద్రం మండలంలోని లంబాడీలందరూ లక్ష్మీ సాయి గార్డెన్లో శ్రీశ్రీ సంత్ సేవాలాల్ గురు సేవా సమితి సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మందిరం మరియు ఫంక్షన్ హాల్ నిర్మాణమునకు కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. కమిటీ అధ్యక్షులుగా గుగులోతు దస్రు నాయక్, ప్రధాన కార్యదర్శి భారత్ వెంకన్న,ఉపాధ్యక్షుడు బాధావత్ బాలు నాయక్ నియమించినట్లు అధ్యక్షులు వెంకన్న తెలిపారు.

## వినాయక నిమజ్జనం వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు

### ... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ



**పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 5 అక్షరం న్యూస్**

గణేష్ నిమజ్జనం సందర్భంగా పెద్దపల్లిలోని ఎల్లమ్మ చెరువు మరియు సుల్తానాబాద్ చెరువు , గోదావరిఖని చౌరస్తా, బ్రిడ్జి వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను డాక్టర్ వి. వాణిశ్రీ, జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి, పెద్దపల్లి పర్యవేక్షించారు. ఈ సందర్భగా మాట్లాడుతూ రామగుండంలో గోదావరిఖని బ్రిడ్జ్ మరియు గోదావరిఖని చౌరస్తా, అంతర్గాం మండలంలో గోలివాడ, పెద్దపల్లి లోని ఎల్లమ్మ చెరువు, సుల్తానాబాద్, మంథని ల లో వైద్య శిబిరాలతో పాటు అత్యవసరం కొరకు 108 వాహనాలను కూడా అందుబాటులో ఉంచాం అని అన్నారు. రామగుండం, అంతర్గంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను డా. రాజమౌళి, ప్రోగ్రాం అధికారి పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహిస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తో పాటు ప్రోగ్రాం అధికారులు డా. బి.శ్రీరాములు, డా. కె.వి. సుధాకర్ రెడ్డి, డా. బి. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## జ్యూట్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహిద్దాం..!

### - సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు

### - శ్రీనిధి అపార్ట్మెంట్ కుటుంబాలకు పంపిణీ



**జ్యోతి నగర్ ఎన్టిపిసి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించి, ముస్ముందు జ్యూట్ బ్యాగుల వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు అన్నారు. గోదావరిఖని కళ్యాణ్ నగర్లోని శ్రీనిధి టవర్స్ అపార్ట్మెంట్లో శుక్రవారం గణేష్ నవరాత్రుల ఉత్సవాల ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి సహకారంతో అపార్ట్మెంట్ లోని కుటుంబాలకు జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నేత్ర, అవయవ, శరీర దానాలపై సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషిని వివరించడంతోపాటు అవయవదానాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి ఆధ్వర్యంలో అపార్ట్మెంట్ కమిటీ ప్రతినిధులను సత్కరించారు. పిల్లలు, మహిళలు భక్తి శ్రద్ధలతో నృత్యాలు చేస్తూ గణనాథుని శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనిధి టవర్స్ గౌరవాధ్యక్షులు విశ్వనాథం, సలహాదారులు విజయ్ కుమార్ గౌడ్, వెంకటేశ్వర్లు, అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి, కార్యదర్శి రామచంద్రం,కోశాధికారి నాగరాజు, కమిటీ సభ్యులు,శ్రీనిధి టవర్స్ వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు శ్రీనివాస్, బ్రహ్మచారి, సమ్మయ్య, స్వామి, సత్తయ్య, సురేందర్ తిరుపతి రెడ్డి, కోటేశ్వర్, దేవదర్శన్ రెడ్డి, సత్తయ్య, రామ్మూర్తి, రంగజ్యోతి, స్వరూప, సునీత, సుమతి, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## గురువులను గౌరవించినప్పుడే ఉన్నత స్థితికి చేరుకుంటాం

### వనవాసీ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ ఆశాలత



**భద్రాద్రి కొత్తగూడెం/వర్ల సెప్టెంబర్ 5/అక్షరం న్యూస్**

విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు గురువులను గౌరవించినప్పుడే ఉన్నత స్థితికి చేరుకుంటారని వనవాసీ కళ్యాణ పరిషత్ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత అన్నారు.వనవాసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ శిబిరంలో భాగంగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రభుత్వ బాలికల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలకు ఆశాలత దేశభక్తి గీతం నేర్పించారు. ఆది గురువు నుండి నేటి గురువుల వరకు వారి విశిష్టతను వివరించారు. రామాయణం కాలం నాటి గార్గేయి న్యాయ నిర్ణతగా ఉన్న ఉభయ భారతి గురించి వివరించారు. తల్లిదండ్రులతో పాటు గురువులను గౌరవించాలని అప్పుడే మీరంతా ఉన్నత స్థితికి చేరుకుంటారని బాలికలలో ఉత్సాహం నింపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుమలత నళిని తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీ చదువుకూ విద్యారుణం..

# ఫీజుల భారానికి టాటా చెప్పేయండి..!



సాధారణంగా మన దేశంలో ప్రముఖ కళాశాలలు, విదేశాల్లోని యూనివర్సిటీల్లో చదువుల కోసం బ్యాంకులు విద్యా రుణాలు మంజూరు చేస్తాయనే విషయం అందరికీ తెలిసిందే. వీటి ద్వారా ఆయా కళాశాలల్లో యువత చదువు పూర్తి చేసుకునే వీలుంటుంది. చదువు పూర్తయ్యి ఉద్యోగం వచ్చిన తర్వాత ప్రతి నెలా వాయిదాల రూపంలో ఆ రుణాన్ని తీర్చవచ్చు. అయితే నర్సరీ నుంచి 12వ తరగతి చదువు కోసం కూడా బ్యాంకులు విద్యారుణాలను మంజూరు చేస్తాయి. ఈ విషయం మనలో చాలామందికి తెలియదు. ఆ వివరాలు, రుణం పొందే విధానాన్ని ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుతం పిల్లల స్కూలు ఫీజులు విపరీతంగా పెరిగిపోయాయి. ఒక మోస్తరు పేరున్న ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లలో లక్షల్లో ఫీజులు వసూలు చేస్తున్నారు. సామాన్యుల విషయం పక్కన పెడితే, ఎగువ మధ్య తరగతి కుటుంబాలు కూడా వీటిని భరించలేకపోతున్నాయి. ముఖ్యంగా ఢిల్లీ, ముంబై, నోయిడా, బెంగళూరుతో పాటు టైర్ 2, టైర్ 3 నగరాల్లోనూ ఈ పరిస్థితి నెలకొంది. అయితే పిల్లలకు ఇచ్చే నిజమైన ఆస్తి చదువే కాబట్టి..ఎంత ఖర్చయినా తల్లిదండ్రులు భరిస్తున్నారు. ఇలాంటి సమయంలో పిల్లల చదువు కోసం బ్యాంకుల నుంచి విద్యా రుణాలు పొందే అవకాశం ఉంది. మన దేశంలో నర్సరీ నుంచి 12వ వరకూ చదువు కోసం విద్యారుణాలు అందుబాటులో ఉన్నాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఐసీఐసీఐ, హెచ్ డీఎఫ్ సీతో పాటు కొన్ని ఆర్థిక సంస్థలు కూడా ఈ రుణాలను మంజూరు చేస్తున్నాయి. ఇవి పొందటానికి కింద తెలిపిన అర్హతలు తప్పనిసరిగా ఉండాలి. విద్యారుణం తీసుకునే విద్యార్థి లేదా అతడి తల్లిదండ్రులు తప్పనిసరిగా భారతీయ పౌరులై ఉండాలి. అయితే కొన్ని బ్యాంకులు భారతీయ పౌరసత్వ కలిగిన ప్రవాస భారతీయ (ఎన్ఆర్ఐ) విద్యార్థులకు రుణాలు ఇస్తాయి. విద్యార్థి వయసు మూడేళ్ల నుంచి 18 ఏళ్ల మధ్యలోనే ఉండాలి. అయితే కొన్ని బ్యాంకులు మాత్రం విద్యార్థికి 16 ఏళ్లు ఉండాలనే నిబంధన విధించాయి.పాఠశాలసీబీఎస్ సీ, ఐసీఎస్సీ, రాష్ట్ర బోర్డులు, అంతర్జాతీయ బోర్డులతో అనుసంధానమైన, గుర్తింపు పొందిన స్కూళ్లలోనే చదవాలి. రుణం ఇవ్వడానికి ముందే ఆ పాఠశాలల గుర్తింపును బ్యాంకులు పరిశీలిస్తాయి.సహ దరఖాస్తుదారుస్థిరమైన ఆదాయం ఉన్న తల్లిదండ్రులు, లేదా చట్టపరమైన సంరక్షకులు సహ దరఖాస్తుదారుగా వ్యవహరించాలి.ఆదాయ పరిమితిసెంట్రల్ సెక్టార్ వడ్డీ సబ్సిడీ (సీఎస్ఐఎస్) తదితర పథకాల కింద రుణాలను పొందాలనుకుంటే ఆ విద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ.4.5 లక్షలకు మించకూడదు. కొన్ని ప్రైవేటు బ్యాంకులు మాత్రం రూ.8 లక్షల పరిమితి వరకూ అంగీకరిస్తాయి.ఎన్ని లక్షల రుణమంటే..? పాఠశాల విద్య కోసం మామూలుగా రూ.4 లక్షల వరకూ రుణం మంజూరు చేస్తాయి. కొన్ని బ్యాంకులు మాత్రం రూ.10 లక్షల వరకూ ఇస్తాయి. సాధారణంగా రూ.4 లక్షల రుణానికి పూచీకత్తు అవసరం లేదు. అయితే రూ.7.50 లక్షల వరకూ ఉన్న రుణాలకు క్రెడిట్ గ్యారంటీ ఫండ్ స్కీమ్ ఫర్ ఎడ్యుకేషన్ లోన్స్ (సీజీఎఫ్ఎస్ఈఎల్) కింద భద్రత కల్పిస్తారు. బోర్డింగ్ పాఠశాలలకు హాజరయ్యే విద్యార్థుల ప్రయాణ ఖర్చులకు, పుస్తకాలు, యూనిఫాం, విద్యా సామగ్రి కొనుగోలుకు, ట్యూషన్, హాస్టల్, పరీక్ష ఫీజు చెల్లింపునకు, ల్యాప్ టాప్, ఇతర ముఖ్యమైన పరికరాల కోసం విద్యా రుణాలను వినియోగించుకోవచ్చు.




## ఈక్విటీ స్కీమ్స్‌లో ఆ రెండే టాప్..

## మూడు నెలలుగా రాబడి వరద



భారతదేశంలో పెట్టుబడిదారుల ఆలోచనలు మారుతున్నాయి. ముఖ్యంగా పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడికి ఆసక్తి చూపుతున్నారు. తమ పెట్టుబడిని రిస్క్ చేసి మరీ మంచి లాభాలు రావాలని కోరుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఫ్లెక్సీ-క్యాప్, మల్టీ-క్యాప్ ఫండ్స్ అనేవి రెండు ప్రసిద్ధ ఈక్విటీ ఆధారిత పథకాలు పెట్టుబడిదారులకు మంచి లాభాలు ఇచ్చారు. ఈ రెండూ ఏఎంఎఫ్ఐ విడుదల చేసిన డేటా ప్రకారం గత మూడు నెలల్లో గణనీయమైన నికర రాబడిని సాధించాయి.

ఏఎంఎఫ్ఐ మే 2025 డేటా ప్రకారం మల్టీ-క్యాప్ ఫండ్స్ నికర ఇన్‌ఫ్లో రూ. 2,999.29 కోట్లుగా ఉండగా, ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్స్ రూ. 3,841.32 కోట్లుగా వచ్చాయి. ఈక్విటీ మ్యూచువల్ ఫండ్లు భారతీయ పెట్టుబడిదారులలో ఆదరణ పొందుతూనే ఉన్నందున, ఫ్లెక్సీ-క్యాప్, మల్టీ-క్యాప్ ఫండ్ల మధ్య వ్యత్యాసాన్ని అర్థం చేసుకోవడం అనేది పెట్టుబడి నిర్ణయాలకు చాలా ముఖ్యం. మల్టీ-క్యాప్ ఫండ్లు సెబీ నిర్దేశించిన నిర్మాణాన్ని అనుసరిస్తాయి. అంటే లార్జ్, మిడ్, స్మాల్-క్యాప్ స్టాక్‌లకు కనీసం 25 శాతం కేటాయింపుతో పొదుపు చేస్తాయి. ఈ నియమం కంపెనీ పరిమాణాలలో క్రమశిక్షణ కలిగిన వైవిధ్యతను నిర్ధారిస్తుంది. మార్కెట్ సర్కిల్స్‌లో పనితీరును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది. అయితే ఈ నిర్మాణం మార్కెట్ మార్పులకు ప్రతిస్పందించడంలో ఫండ్ మేనేజర్‌కు ప్రాముఖ్యతను కూడా పరిమితం చేస్తుంది. ఇది అస్థిర దశలలో రిస్క్-రివార్డ్ తీవ్రతను పెంచుతుంది. 65 శాతం ఆస్తులు ఈక్విటీల్లో పెట్టుబడి పెట్టబడినంత వరకు ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లు పూర్తి సౌలభ్యాన్ని అందిస్తాయి. ఫండ్ మేనేజర్లు మార్కెట్ పరిస్థితుల ఆధారంగా కేటాయింపులను సర్దుబాటు చేయవచ్చు . తిరోగమనాల సమయంలో లార్జ్-క్యాప్‌లపై పూర్తిగా దృష్టి పెట్టడం లేదా ర్యాలీల సమయంలో మిడ్-స్మాల్-క్యాప్‌లపై దృష్టి పెట్టాలని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ క్యాప్స్ కంటే రంగాలు తరచుగా ముఖ్యమైనవిగా ఉంటాయి. ముఖ్యంగా స్వల్ప నుంచి మధ్యకాలిక వ్యాపారులకు నగదు అనేది చాలా కీలకంగా ఉంటుంది. అయితే రాబడికి సమయంతో పాటు కేటాయింపుకు సంబంధించిన ప్రాముఖ్యత ఉంటుంది. నియమాల ఆధారిత విధానంతో స్థిరమైన, సమతుల్య వైవిధ్యాన్ని కోరుకునే పెట్టుబడిదారులకు మల్టీ-క్యాప్ ఫండ్లు అనువైనవని నిపుణులు చెబుతున్నారు. మార్కెట్ ట్రెండ్‌ల ఆధారంగా డైనమిక్ కేటాయింపును కోరుకునే వారికి ఫ్లెక్సీ-క్యాప్ ఫండ్లు మరింత అనుకూలంగా ఉంటాయని వివరిస్తున్నారు.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## ప్రెగ్నెన్సీలో తప్పకుండా తినాల్సిన లడ్డూలు..

## రుచికరమైన, సులభమైన ఈ రెసిపీ మీకోసం..!

గర్భం ప్రతి మహిళ జీవితంలో మధురమైన దశ. ఈ సమయంలో తల్లి శరీరానికి ఎన్నో పోషకాలు అవసరం. బిడ్డ ఎదుగుదలకు కావాల్సిన శక్తిని అందించడానికి సరైన ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం. ఇలాంటివారి కోసమే స్పెషల్ లడ్డూ రెసిపీ తీసుకొచ్చాను. ఈ లడ్డూలు రుచితో పాటు శక్తిని కూడా ఇస్తాయి. తల్లికి కావాల్సిన శక్తిని, శిశువు ఎదుగుదల కోసం అవసరమైన పోషకాలను అందిస్తాయి. లడ్డూలను ఎందుకు తీసుకోవాలంటే.. గర్భధారణ సమయంలో శరీరానికి పోషకాల అవసరం పూర్తిగా మారుతుంది. ఈ సమయంలో తల్లి తీసుకునే ప్రతి ఆహారం బిడ్డ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అందుకే శక్తినిచ్చే, జీర్ణక్రియకు సహాయపడే, ఆరోగ్యాన్ని బలపరిచే లడ్డూలను అలవాటుగా తినడం మంచిది. ఇవి తక్కువ సమయంలో శక్తిని అందించే చిన్న స్నాక్ లా పని చేస్తాయి. ఈ లడ్డూలకు కావాల్సిన పదార్థాలు, వాటి ఉపయోగాల గురించి తెలుసుకుందాం. ఖర్జూరాలు.. ఇవి సహజంగా తీపిగా ఉంటాయి. కాబట్టి లడ్డూలో చక్కెర అవసరం లేకుండానే రుచికరంగా తయారవుతుంది. ఇవి ఫైబర్, పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలతో శక్తినిస్తాయి. బాదం, జీడిపప్పు, నువ్వులు, అవిసె గింజలు.. వీటిలో ఉండే మంచి కొవ్వులు, విటమిన్లు, ప్రొటీన్లు శరీరానికి అవసరమైన పోషణను అందిస్తాయి. ఇవి జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో కూడా ఉపయోగపడతాయి.డ్రై ఫ్రూట్స్.. ఎండు ద్రాక్ష , ఆప్రికాట్లు , అంజీర్ .. వంటి డ్రై ఫ్రూట్స్ లలో విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి రక్తహీనత రాకుండా కాపాడతాయి.గర్భధారణ సమయంలో తల్లి ఆరోగ్యానికి, జీర్ణక్రియకు ఈ లడ్డూలు చాలా మంచివి. వీటిని తయారు చేయడం కూడా సులభమే. ముందుగా ఖర్జూరాలు, మీకు నచ్చిన డ్రై ఫ్రూట్స్ లను చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ఇవి లడ్డూకు తీపిదనాన్ని ఇస్తాయి. ఆ తర్వాత బాదం, జీడిపప్పు, అవిసె గింజలు, నువ్వులు వంటి నట్స్ సీడ్స్ ను కొద్దిగా దోరగా వేయించి మెత్తగా పొడి చేసుకోవాలి.ఇప్పుడు కట్ చేసుకున్న డ్రై ఫ్రూట్స్, వేయించిన నట్స్ పొడి అన్నీ ఒకేసారి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చిన్న చిన్న లడ్డూలుగా చేసుకోవాలి. మీకు ఇష్టమైతే డ్రై ఫ్రూట్స్ నట్స్ పరిమాణాన్ని పెంచుకోవచ్చు. ఈ లడ్డూలను గాలిపోని డబ్బాలో భద్రపరుచుకుంటే.. ఆకలి అనిపించినప్పుడు ఒకటి తింటే వెంటనే శక్తి వస్తుంది.మీరు లడ్డూలు తయారు చేసేటప్పుడు.. మీకు నచ్చిన పదార్థాలను కలుపుకోవచ్చు. ఉదాహరణకు మీకు బాదం కన్నా జీడిపప్పు ఎక్కువ ఇష్టమైతే దాన్ని ఎక్కువ వేసుకోవచ్చు. అయితే గర్భధారణ సమయంలో.. ఏ పదార్థాలు మీకు సరిపోతాయో తెలుసుకోవడానికి డైటీషియన్ లేదా డాక్టర్ ను అడగడం మంచిది. లడ్డూలు ఆరోగ్యానికి మంచివి కానీ మితంగా తీసుకోవడమే ఉత్తమం. రోజుకు ఒకటి లేదా రెండు సరిపోతాయి.ఆరోగ్యకరమైన ఈ లడ్డూలు గర్భిణులకు మంచివే. అయితే మీ ఆహారంలో ఏమైనా మార్పులు చేసే ముందు డాక్టర్ సలహా తప్పకుండా తీసుకోండి.



## మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు ఎక్కువగా రాలుతుందా..?

## ఇలా ఎందుకు జరుగుతుందో తెలుసా..?



మిస్ క్యారేజ్ మహిళ జీవితంలో శారీరకంగా, మానసికంగా ఎంతో బాధ కలిగించే అనుభవం. గర్భం 20 వారాలు నిండకముందే గర్భం నిలబడకపోవడం మిస్ క్యారేజ్ అంటారు. ఇది జరిగాక శరీరంలో కొన్ని కీలకమైన హార్మోన్లు హఠాత్తుగా తగ్గిపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు వస్తుంటాయి. వాటిలో ప్రధానమైనది జుట్టు రాలడం. ఇది వెంటనే ఆగిపోవడం కష్టం.. కానీ కొన్ని సహజ పద్ధతులతో మళ్లీ జుట్టు ఆరోగ్యంగా పెరిగేలా చేయవచ్చు.మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు ఎందుకు ఎక్కువగా రాలుతుందంటే.. గర్భధారణ సమయంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్లు అధికంగా ఉత్పత్తి అవుతాయి. ఇవి గర్భాన్ని నిలబెట్టడంలోనే కాకుండా.. జుట్టు పెరుగుదలపై కూడా ప్రభావం చూపుతాయి. గర్భ సమయంలో ఉండే అధిక ఈస్ట్రోజెన్ స్థాయిలు జుట్టు పెరిగే దశను పొడిగిస్తాయి. అయితే మిస్ క్యారేజ్ తర్వాత ఇవి ఒక్కసారిగా తగ్గిపోవడం వల్ల జుట్టు అకస్మాత్తుగా రాలిపోతుంది.హార్మోన్ల మార్పు వల్ల జుట్టు రాలే ప్రక్రియను టెలోజెన్ ఎఫ్లూవియం అంటారు. ఈ పరిస్థితిలో జుట్టు పెరుగుతున్న దశ నుంచి విశ్రాంతి దశలోకి వెళ్లిపోతుంది. సాధారణంగా ఈ దశలో ఉండే జుట్టు 3 నుండి 6 నెలల తర్వాత రాలిపోతుంది. మిస్ క్యారేజ్ అనేది శరీరానికి అకస్మాత్తుగా కలిగే ఒక షాక్ లాంటిది. దీని వల్ల ఈ టెలోజెన్ ఎఫ్లూవియం సమస్య వస్తుంది. మిస్ క్యారేజ్ భావోద్వేగపరంగా తీవ్రంగా కలచివేసే సంఘటన. దీని వల్ల ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ ఉత్పత్తి ఎక్కువవుతుంది. దీని ప్రభావంతో జుట్టు పెరుగుదల మందగిస్తుంది. అలాగే ఒత్తిడితో పాటు నిద్రలేమి, తినే అలవాట్లలో లోపం కూడా జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.గర్భం ఉన్న సమయంలో శరీరానికి ఎక్కువ పోషకాలు అవసరం. మిస్ క్యారేజ్ జరిగిన తర్వాత శరీరంలోని విటమిన్లు, మినరల్స్ నిల్వలు తగ్గిపోతాయి. ముఖ్యంగా ఐరన్, బయోటిన్, బి గ్రూప్ విటమిన్లు, విటమిన్ డి వంటి లోపం జుట్టు రాలడానికి కారణమవుతాయి.మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు రాలడం ఎంతకాలం ఉంటుందంటే.. టెలోజెన్ ఎఫ్లూవియం వల్ల వచ్చే జుట్టు రాలడం సాధారణంగా మిస్ క్యారేజ్ జరిగిన 3 నుంచి 6 నెలల తర్వాత మొదలవుతుంది. ఇది శరీరంలోని జుట్టు పెరుగుదల చక్రానికి అనుగుణంగా ఆలస్యంగా కనిపించవచ్చు. ఒకసారి జుట్టు రాలడం ప్రారంభమైతే.. అది 3 నెలల నుండి 6 నెలల వరకు కొనసాగవచ్చు. కొందరిలో ఈ కాలం ఎక్కువగా ఉండొచ్చు. ఇది పూర్తిగా వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి, ఆహారం, ఒత్తిడి స్థాయి మీద ఆధారపడి ఉంటుంది.జుట్టు రాలడం తగ్గించి, తిరిగి పెరగడానికి మార్గాలుపోషకాలతో సమతుల్య ఆహారం తీసుకోవాలి.. జుట్టు ఆరోగ్యానికి అవసరమైన పోషకాలను సక్రమంగా తీసుకోవడం ముఖ్యం. ప్రొటీన్లు (గుడ్లు, పప్పులు, కూరగాయలు, మాంసం), ఐరన్ (పాలకూర, కందులు, మాంసం), జింక్, బయోటిన్, విటమిన్లు వంటివి పుష్కలంగా ఉండే ఆహారం తీసుకో వాలి.శరీరానికి తగినంత నీరు ఇవ్వాలి.. నిరంతరం నీరు త్రాగడం, నీటి శాతం ఎక్కువగా ఉండే పండ్లు కూరగాయలు తీసుకోవడం వల్ల జుట్టు పొడిబారకుండా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు.ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేయండి.. ప్రతిరోజూ ధ్యానం, నడక, యోగా, లేదా ఇష్టమైన పనుల్లో పాల్గొనడం వంటివి మీ మనశ్శాంతికి ఉపయోగపడతాయి. అవసరమైతే కుటుంబ సభ్యుల సహాయం లేదా సైకాలజిస్టుల సహాయం తీసుకోవచ్చు.జుట్టుపై హింసాత్మక చర్యలు వద్దు.. హీట్ అప్లియన్స్, కెమికల్ కలర్ లు, జుట్టు స్ట్రెయిటెనింగ్, టైట్ గా ఉండే హెయిర్ స్టైల్స్ వంటివి తాత్కాలికంగా ఆపేయండి. జుట్టు బలహీనంగా ఉన్నప్పుడు ఇవి మరింత నష్టాన్ని కలిగించవచ్చు.జుట్టును మృదువుగా వాష్ చేయడం అలవాటు చేసుకోండి.. వేడి నీటితో తల కడగడం వల్ల తల చర్మంలోని సహజ నూనె పోయి జుట్టు బలహీనమవుతుంది. గోరువెచ్చని నీటితో తల కడగాలి. తడిగా ఉన్న జుట్టును వెంటనే దువ్వకుండా.. ఆరిన తర్వాత మృదువుగా దువ్వుకోవాలి.తలకు ఆయిల్ మసాజ్ ప్రయోజనకరం.. వారానికి రెండు సార్లు కొబ్బరి నూనెతో తలకు మసాజ్ చేయడం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది. ఇది జుట్టు మూలాలను బలపరిచే సహజ మార్గం.మిస్ క్యారేజ్ తర్వాత జుట్టు రాలడం సహజమే. కానీ ఇది ఎక్కువకాలం కొనసాగితే లేదా పెరుగుదల తిరిగి రాకపోతే.. డెర్మటాలజిస్టును సంప్రదించడం మంచిది. వారు మీకు అవసరమైన చికిత్సలు, పోషకాలకు సంబంధించిన సప్లిమెంట్లు లేదా మినోక్సిడిల్ వంటి మందులు సూచించగలరు.

## గంగమ్మ ఒడిలోకి గణపయ్య బై బై గణేశా



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 05

(అక్షరం న్యూస్ ) ఓదెల మండల కేంద్రంలో వినాయక శోభాయాత్ర కనుల పండగ జరిగింది అత్యంత ప్రియమైన గణపతి నవరాత్రులు సందర్భంగా తొమ్మిది రోజులు నిష్టగా పూజలు చేసి అత్యంత భక్తి పరవశంతో శోభయామనగా బయలుదేరి భక్తుల కోలాటాలు నృత్యాలు అందరిని ఆకర్షించాయి అనంతరం మండల కేంద్రం సమీపంలో వినాయక సాగర్ లో నిమజ్జనం నిర్వహించారు ఈ కార్యక్రమాలను స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతం పోత్కాపల్లి. ఏఎస్ఐ రత్నాకర్ వినాయక సాగర్ సమీపంలో ఉండి సమీక్షించారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంధ బస్తు నిర్వహించారు కార్యక్రమంలో స్థానిక మాజీ ఎంపీటీసీ బోడగుంటి చిన్న స్వామి తోపాటు భక్తులు పాల్గొన్నారు

## ఉచిత మిలాద్ హిజామా(కప్పింగ్ థెరపీ) క్యాంపు శిబిరం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్:

ప్రవక్త మొహమ్మద్ స అ స జన్మదినమైన మిలాద్ ఉన్ నబి ని పురస్కరించుకొని ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ము స్లింమైనారిటీ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ఉచిత హిజామా క్యాంపు శిబిరాన్ని మస్జిద్ కమిటీ సహాయ సహకారాలతో పట్టణానికి చెందిన మైనారిటీ యువకులతో పాటు డా క్టర్ సుభాన్ ల ఆధ్వర్యంలోవిజయవంతం గా నిర్వహించారు హిజామా అంటే మనిషి లో ఉన్న చెడురక్తాన్ని డాక్టర్ల సలహా సూచ నల మేరకు వారి పర్యవేక్షణలో తీసివేయ డం జరుగుతుంది ఈ హిజామా బయట ప్రైవేట్ ఆసుపత్రిలో చేసుకుంటే కనీసం 1000 నుండి 2000 వరకు ఖర్చవుతాయి మీలాద్ ఉన్ నబి సందర్భంగా ఉచితంగా ఈ క్యాంపును ఏర్పాటు చేశారు యువకు లు భారీసంఖ్యలో క్యాంపులోపాల్గొని కృత జ్ఞతలు తెలిపారు

## సర్వ మానవాళికి ప్రవక్త విశ్వ కారుణ్యమూర్తి మహమ్మద్ ప్రవక్త 1500సం జన్మదినం సందర్భంగా ఏ డబ్ల్యు ఎస్ , ఏ ఎస్ జే , రైల్వే మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో పండ్లు ఫలహారాల పంపిణీ

- **మహమ్మద్ ప్రవక్త సకల మానవాళికి కారుణ్యం**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/5 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:

అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ మరియు ఐలే సున్నత్ వల్ జమాత్, రైల్వే మస్జిద్ కమిటీ కలిసి మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా కొత్తగూడెం జిల్లా ఏరియా ఆసుపత్రిలో రామవరం మాతా శిశు ఆసుపత్రిలో పేషెంట్లకు ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం చేశారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి శ్రీ సాబీర్ పాషా గారి చేతుల మీదుగా ప్రారంభించి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ జె చైర్మన్ ఎం ఏ రజాక్, ఏ డబ్ల్యు ఎస్ అధ్యక్షులు ఖాద్రి, ఎస్.కె ఖాజా బాబా, కరీం ఖాద్రి, హు స్సేన్, యూసుఫ్, ఖమర్, బాబు జాని ఖాన్, జమాల్, అక్బర్, నయీమ్, , యాసీన్, అన్వర్ ఖాద్రి, యాకూబ్ ఖాద్రి, షఫీ ఖాద్రి , మహబూబ్ ఖాద్రి, శమీయుద్దీన్, యూసుఫ్ మరియు మజీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




# శోభాయమానంగా నిమజ్జనానికి తరలిన వినాయక విగ్రహాలు





- **పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం**

ఓదెల పెద్దపల్లి సెప్టెంబర్ 05( అక్షరం న్యూస్)

కోదెల మండలంలోని 22 గ్రామాలలో ఏర్పాటుచేసి నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజించిఅత్యంత భక్తి పారవశ్యంతో ఓదెల మండల ప్రజలు వినాయక నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు నిర్వహించుకోగా శు క్రవారం రోజు నిమజ్జనం చేసేందుకు శోభయ మానంగా బయలుదేరిన వినాయకులుమండలంలోని 22 గ్రామాలలో వినాయక నిమజ్జనం సందర్భంగా తాసిల్దార్ దిరాజ్ కుమార్ మరియు ఎస్ఐ దీకొండ రమేష్గుంపుల మానేటి నది సమీపంలో నిమజ్జన చేసే ప్రాంతాన్ని పరిశీలించారు అదేవిధంగా పలు గ్రామాలచెరువులో నిమజ్జనానికి తరలడంతో అధికార యంత్రాంగం నిమజ్జనానికై అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. శుక్రవారం రోజు వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో తరలిన వినాయకఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ దికొండ రమేష్ పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేలా నిబంధనలను పటిష్టంగా అమలు చేశారు. నిమజ్జనానికే వినాయక విగ్రహాలు తరలి వెళ్లే మార్గంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేలా పోలీసు సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించారు. చెరువు వద్ద గజ ఈత గాళ్ళ సహాయంతో వినాయక విగ్రహాలను మానేటి వాగులో వివిధ గ్రామాల చెరువులో నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేసినఏర్పాట్లు అందర్నీ ఆకర్షించాయి శుక్రవారం సాయంత్రం బారులు తీరిన గణనాథులు చెరువులో నిమజ్జనానికై తరలి వెళ్లే క్రమంలో మండప నిర్వహకులు సంబంధిత భక్తజనుల భక్తుల కోలాటాలు నృత్యాలు అందర్నీ అలరించాయి. నిమజ్జనం ఉత్సవాలను పర్యవేక్షించేందుకు స్థానిక తాసిల్దార్ జి రాజ్ కుమార్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గౌతమ్ మరియు రెవెన్యూ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శులు తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యూనియన్ కొమురయ్య భవన్

# ప్రారంభించిన ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు






- **ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కార్మిక క్షేత్రాల్లో కొమురయ్యకు ఘన నివాళులు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /5 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :

సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ మనుబోతుల కొమురయ్య వర్ధంతి సందర్భంగా నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్ని బావుల డిపార్ట్‌మెంట్లలో యూనియన్ కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి కార్మికులు ఘన నివాళులర్పించారు. రుద్రంపూర్‌లో కొత్తగా నిర్మించిన ఏఐటీయూసీ కార్యాలయం యూనియన్ కొమురయ్య భవన్ ను కొత్తగూడెం శాసనసభ్యుడు, సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కామ్రేడ్ కునంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు మాట్లాడుతూ, అమరజీవి యూనియన్ కొమురయ్య కార్మిక వర్గానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టులపై తీవ్ర నిర్బంధాలు, కనిపించిన వెంటనే కాల్చివేతలు ఉన్న రోజుల్లో కూడా, మనుబోతుల కొమురయ్య శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి బొగ్గుగని కార్మికుల దీన పరిస్థితిని చూసి చలించిపోయారని గుర్తుచేశారు. అందుకే, వారి కోసం 1940లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ను స్థాపించి ఎన్నో పోరాటాలు చేసి అనేక హక్కులను సాధించారని అన్నారు.అనాడు కమ్యూనిస్టు నాయకులైన దేవూరి శేషగిరి రావు, మక్దుం మొయినుద్దీన్, రాజ్ బహద్దూర్ గౌర్, కె.ఎల్. మహేంద్ర వంటి యోధులతో కలిసి అనేక పోరాటాలు చేసి, కార్మికుల కోసం ప్రభుత్వంతో పోరాడి అనేక చట్టాలు సాధించారని తెలిపారు. చట్టాలపై పూర్తి అవగాహనతో వాటిని అమలుపరిచే విధంగా పోరాడేవారని కొనియాడారు. కొమురయ్య ఒక్క పిలుపు ఇస్తే బొగ్గుబాయిల నుండి ఒక్క బొగ్గు పెల్ల కూడా బయటకు రాకుండా కార్మికులు సమ్మె చేసి సమస్యలను పరిష్కరించుకునేవారని అన్నారు. నిజాం పాలన విముక్తి కోసం పోరాడిన ఆయనను కాల్చివేయడానికి నిజాం సైన్యం గాలిచిందని, అయినప్పటికీ తన జీవితమంతా కార్మిక వర్గ పోరాటాలు చేస్తూ బొగ్గుగని కార్మికుల హక్కుల కోసం ధారపోసిన మహానాయకుడు కొమురయ్య అని ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు పంచుకున్నారు. తాను కూడా ఆయనతో కలిసి అనేక పోరాటాలలో పనిచేసిన అనుభవాలను కార్మికులతో పంచుకున్నారు.ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ, కొమురయ్య కార్మిక సంఘానికి సుమారు 40 సంవత్సరాలు ప్రధాన కార్యదర్శిగా ఉండి అనేక హక్కులు సాధించారని తెలిపారు. వేతన కమిటీలో శాశ్వత సభ్యుడిగా ఉండి కార్మికులకు మెరుగైన జీతాలు, సౌకర్యాల కోసం పోరాడి సాధించారని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన తరువాత ఎటువంటి ఆధారం లేని సింగరేణి కార్మికులకు పెన్షన్ సాధించారని, కోల్‌ఇండియా కార్మికుల కంటే సింగరేణి కార్మికులకు రఘురామరెడ్డి అవార్డు ద్వారా అదనంగా ఒక ఇంక్రిమెంట్‌ను ఇప్పించారని గుర్తుచేశారు. కార్మికుల పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు, కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంట్ హోదా కల్పించిన మహానాయకుడు కొమురయ్య అని అన్నారు.యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ మాట్లాడుతూ, సింగరేణిలో నేడు కార్మికులు అనుభవిస్తున్న హక్కులు అన్నీ తమ సంఘం ఏఐటీయూసీ నాయకులు పోరాడి, ప్రాణత్యాగాలు చేసి సాధించినవేనని తెలిపారు. కొమురయ్య కృషి సింగరేణి ఉన్నంత కాలం కార్మికుల గుండెల్లో పదిలంగా ఉంటుందని, ఒక సామాన్య ఉద్యోగి (టర్నర్)గా మెయిన్ వర్క్‌షాప్‌లో చేరి, కార్మికుల కష్టాలను చూసి చలించిపోయి ప్రాణ త్యాగానికి కూడా సిద్ధపడి ప్రభుత్వాలతో, యాజమాన్యంతో కొట్లాడి అనేక ఉద్యమాలు చేసి హక్కులు సాధించారని పేర్కొన్నారు. చివరికి ఆరోగ్యం బాగోకపోయినా నిరాహార దీక్షకు సిద్ధపడి తుదిశ్వాస విడిచారని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు.సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా మాట్లాడుతూ, పీడిత ప్రజల పక్షాన ప్రజా ఉద్యమాలు చేయడం కమ్యూనిస్టుల గొప్పదనం అని ప్రజా పోరాటాలకు కమ్యునిజం ఊపిరిలాంటిది అని ఎందరో మహోన్నత నాయకులను, కార్మిక నాయకులను సమాజానికి అందించిన పార్టీ భారత కమ్యునిస్టు పార్టీ అని అన్నారు. ఒక కమ్యూనిస్టు నేతగా , కార్మిక నాయకుడిగా కార్మికుల కోసం నిరంతరం పోరాడిన అమరజీవి కొమురయ్య మరణించినప్పటికీ కార్మికుల గుండెల్లో పదిలంగా ఉన్నారని అన్నారు.అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య మాట్లాడుతూ కార్మిక వర్గ ఉద్యమాల్లో అనాడు కొమురయ్య గారితో కలిసి పాల్గొన్న విషయాన్ని తెలిపారు. కార్మికుల హక్కుల సాధనలో తిరుగులేని నాయకుడు కొమురయ్య గారని తెలిపారు. బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణ మూర్తి, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య,సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సుధాకర్,కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, శేషగిరి రావు, సందేబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వర రావు, గుమ్మడి వీరయ్య, హీరాలాల్, పీవీకే పిట్ కార్యదర్శి హుమాయూన్, వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్, జీకేఓసీ ఇన్‌ఛార్జి పిట్ కార్యదర్శి ఎం.ఆర్.కే. ప్రసాద్, ఆర్‌సీహెచ్‌పీ సహాయ పిట్ కార్యదర్శి సురేందర్ తదితర కార్మిక సంఘం నాయకులు, సత్తుపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమయ్య, నాయకులు బ్రాంచ్ సహాయ నాయకులు సూర్యప్రకాశ్, జాయింట్ కార్యదర్శి భరణి, జె వి ఆర్ ఒక పిట్ కార్యదర్శి నరసింహ రావు, కిష్టారం ఓసీ పిట్ కార్యదర్శి కిషోర్ కుమార్, కార్మికులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో మిలాద్ ఉన్ నబీ

- **విద్యుత్ దీపాల వెలుగులో వెలిగిన మస్జిద్ లు**
- **ప్రార్థనల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు**



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 5/ అక్షరంన్యూస్: విశ్వమానవాళికి చిట్ట చివ రి ప్రవక్త ప్రేమ సహనం శాంతి సామరస్యా లను మానవాళికి బోధించిన మొహమ్మద్ స ఆ స జన్మదినమైన మిలాద్ ఉన్ నబి వే డుకలను ఎల్లారెడ్డి పట్టణ కేంద్రానికి చెంది న ముస్లిం సోదర సోదరీమణులు శుక్రవా రం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు మిలాద్ ఉన్ నబీ ని పురస్కరించుకొని ప ట్టణ కేంద్రంలోని ఆయామస్జిద్ లను విద్యు త్ దీపాలతో అత్యంత సుందరంగా అలంక రించారు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పా టు చేశారు ఆయా మస్జిద్ లలో చిన్నారు లతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించా రు ఇషా నమాజ్ అనంతరంఆయా మస్జిద్ ల ఇమామ్ లు ప్రవక్త మొహమ్మద్ స ఆ స జీవిత చరిత్రపై ఇస్లాం గురించి ఇస్లాం లో ముస్లింలు ఆచరించాల్సినపద్ధతులు నియ మ నిబంధనలపైవివరించారు ప్రవక్తమొహ మ్మద్ స ఆ స బోధనలు యావత్తు మాన వాళికి ఆచరణీయమని ప్రవక్త మహమ్మద్ స ఆ స చూపిన మార్గంలో పయనిస్తే తిరు గులేని విజయాన్ని సాధిస్తారని ప్రతి యువ కుడు ప్రవక్త మొహమ్మద్ స ఆ సల్లం జీవి త విశేషాలను తప్పనిసరిగా తెలుసుకుని ఆచరించాలని సూచించారు పట్టణంలోని ఆయా మసీదులలో ముస్లింలు చిన్నారు లు ముస్లిం మత పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# కార్మికహక్కులు రక్షిస్తేనే కొమురయ్యకు మనమిచ్చే ఘననివాళి

- సింగరేణి కార్మికుడు అనుభవించే ప్రతిహక్కు కొమరయ్య పోరాట ఫలమే
- కొమురయ్య పోరాట స్పూర్తితో హక్కులు కాలరాసే కేంద్రంపై ఉద్యమించాలి
- వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెంలో ఘనంగా కొమరయ్య 29వ వర్ధంతి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /5 సెప్టెంబర్ /అక్షరం న్యూస్:
ఎన్నోపోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న సాధించుకున్న హక్కులను రక్షించుకుంటూ, నూతన హక్కులు సాదించుకుంటేనే యూనియన్ కొమురయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని, ఆ దిశగా యూనియన్ కార్యకర్తలు కార్మికుల పక్షాననిలబడి పోరాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతిని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన అనంతరం రుద్రంపూర్ ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కార్మికవర్గానికి కొమురయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక కొమురయ్య పోరాటం, త్యాగం ఉందని కొనియాడారు. సింగరేణిలో ఎనిమిది గంటల పనివిధానాన్ని సాధించిన ఘనత కొమురయ్యదేనన్నారు. విచ్చలవిడిగా కొనసాగుతున్న కాంట్రాక్టు విధానాన్ని కొమురయ్య పోరాటాల ఫలితంగానే వెనక్కు పంపించగలిగాడని, ఆనాడు బావుల్లో పనిచేసే మహిళా కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడంలో, పది సంవత్సరాలలోపు పిల్లలతో పనిచేయించుకునే విధానాన్ని వ్యతిరేకించిబాల కార్మిక వ్యవస్థకు అనాడే స్వస్థిపలికించాడని కొనియాడారు. రేగే, జాదవ్ కమిటీల ద్వారా, ముజుందాస్, దాస్గుప్తా, రఘునాథ్ రెడ్డి అవార్డుల ద్వారా, పలు జాతీయ వేతన ఒప్పందాలు, సమ్మెపోరాటాల ద్వారా కార్మికులకు ఎన్నో హక్కులు సాధించినపెట్టిన ఘనత కేవలం కొమురయ్యకే దక్కుతుందని పేర్కొన్నారు. నేటి పాలకులు, యాజమాన్యాలు తిరోగమనరీతిలో పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణవైపు పయనిస్తూ కార్మికులను కష్టాల్లోకి నెట్టుతున్నారని, వారి విధానాలకు చరమగీతం పాడటానికి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరగబోయే పోరాటాలు, ఉద్యమాల్లో కార్మికులు పాల్గొని సింగరేణి సంస్థను కాపాడుకోవాలని, కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రంపై తిరగబడి హక్కులు, చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్రకమిటీ నాయకులు జి వీరాస్వామి, వైవి రావు, జి వీరాస్వామి, వంగ వెంకట్, వి. మల్లికార్జున్, ఎస్ వి రమణమూర్తి, ఎస్ సుధాకర్, జె గట్టయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కిష్టాఫర్, ఎస్ నాగేశ్వర్రావు, సముద్రాల సుధాకర్, హుమాయూన్, కృష్ణయ్య, సందెబోయిన శ్రీనివాస్, తోట రాజు, కొమురయ్య కుటుంబ సభ్యులు డాక్టర్ శైలజ, సాత్విక్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

- సెప్టెంబర్ 12 ఛలో ప్రజా భవన్ కు కదిలి రావాలి.
- జేఏసీ నాయకుల పిలుపు.
- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వద్ద విస్తృత ప్రచారం.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/5 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:
సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారూ. జేఏసీ నాయకులు కె బ్రహ్మచారి, గుడెల్లి యాకయ్య మాట్లాడారు. గురువారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా , కార్పోరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో ఉందని ప్రకటించిన సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కాంట్రాక్టు కార్మికులకి ఈ లాభాల బోనస్ లో ప్రతి కార్మికుడికి 20,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 22 ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. కనీస వేతనాల అమలు సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ బుట్ట దాఖలు చేసే విధంగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏమీ పట్టనట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భూక్యా రమేష్, భాస్కర్ , విజయ్ గూగులోత్ సక్రాం, బంగి, రాణి, పద్మ, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు





- 57 మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం
- విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికై ఉపాధ్యాయులు పాటుపడాలి
- ముఖ్య అతిధి కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/5 సెప్టెంబర్/ అక్షరం న్యూస్:
తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాధికారి బి నాగలక్ష్మి అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి గా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులు గా నేర్చుకుంటూనే తరగతి గది లో విద్యార్థుల సర్వతోముఖభి వృద్ధి కై పాటుపడాలని ఆకాంక్షించారు ఉపాధ్యాయులు ప్రతీ విషయాన్నీ తాము ముందుగా చదువుకొని విషయం పై పట్టు పెంచుకోవాలన్నారు విద్యార్థులు హెూంవర్క్ చేసేలా చూడాలన్నారు విశిష్ట అతిధి అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ తాను ఉపాధ్యాయుడుగా వృత్తిని చేసిన రోజులను స్మరించుకుంటూ, ఉపాధ్యాయుల బోధనా విధానాలను బట్టే విద్యార్థులు వారి జీవితాల్లో చిరస్థాయి గా గురువులను గుర్తుంచుకుంటారని అన్నారుతాను విద్యార్థిగా, ఉపాధ్యాయుడుగా ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్నని పనిచేసానని, రాష్ట్ర, దేశ స్థాయి లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నా అని అన్నారు శాసన సభ్యులుగా ఎదగటానికి నాకు పేగుబంధం వున్న ఉపాధ్యాయులు ఎంతో సహకరించారని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన వారందరికీ శు భాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు అందరు తన దృష్టిలో ఉత్తమ ఉపాధ్యాయులే అన్నారుజిల్లా గ్రంధాలయ సంస్థ చెర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి విద్య పై మంచి విజన్ వున్నదని, విద్యాశాఖాను తన దగ్గరే ఉంచుకొని ప్రత్యేక సంస్కరణలు తెస్తున్నారు అని అన్నారు
జిల్లా విద్యాశాఖాదికారిణి నాగలక్ష్మి మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం లు చేయటానికి మండలం స్థాయిలో 5000 రూపాయలు, జిల్లా స్థాయిలో 15000 రూపాయలు ప్రత్యేక నిధులు మంజూరు చేసారని, జిల్లా వ్యాప్తంగా 57 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ను గుర్తించి వారికి శాలువా, ప్రశాంస పత్రము, జ్ఞాపిక లను అందచేస్తున్నట్లు తెలిపారు ట్రైనీ కలెక్టర్ సౌరభ శర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. నాకు గురువు ఈ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అని కొనియాడారు. నేను ప్రస్తుతం ట్రైనింగ్ లో ఉన్నానని ఒక గురువు దగ్గర విద్య నేర్చుకుంటున్నానని ఇప్పటికే ఈ కలెక్టర్ గారి దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమం తో పాటుగా జిల్లా కలెక్టర్ నిర్దేశించిన విత్తనాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 23 మండలాల లోని ప్రథమ స్థానంలో నిలిచిన 23 పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించడం జరిగినది. కార్యక్రమం ప్రారంబానికి ముందు పలు పాఠశాలల విద్యార్థులు చేసిన స్వాగత నృత్యాలు అద్భుతంగా అలరించాయి. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ లు నాగరాజ శేఖర్, సైదులు, సతీష్, అన్నమణి, పరీక్షల విభాగం అధికారి మాధవరావు, డి సి ఇ బి సెక్రెటరీ నీరజ, కొత్తగూడెం ఎంఈఓ మధురవాణి, ప్రధానోపాధ్యాయులు పద్మలత , రమాదేవి, కార్యక్రమ నిర్వహణ బాధ్యులు జంకిలాల్, బాలాజీ, నరేష్, ప్రేమ్,ప్రెస్ ఇంచార్జ్ షేక్ దస్తగిరి,. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శోభాయమానంగా నిమజ్జనానికి తరలిన వినాయక విగ్రహాలు

- సబ్ కలెక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో
- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికార యంత్రాంగం



బెల్లంపల్లి, సెప్టెంబర్ 05( అక్షరం న్యూస్)
అత్యంత భక్తి పారవశ్యంతో బెల్లంపల్లి పట్టణ ప్రజలు వినాయక నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు నిర్వహించుకోగా శుక్రవారం రోజు నిమజ్జనం చేసేందుకై బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువులో నిమజ్జనానికి తరలడంతో అధికార యంత్రాంగం నిమజ్జనానికై అన్ని ఏర్పాట్లను సిద్ధం చేసింది. శుక్రవారం రోజు వినాయక నవరాత్రి ఉత్సవాలు ముగియడంతో తరలిన వినాయకఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేలా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ పర్యవేక్షణలో ఏసీపి రవికుమార్ ఆధ్వర్యంలోని వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు తో పాటు రూరల్ సీఐ హనోక్ లు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేలా వన్ టౌన్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలను పటిష్టంగా అమలు చేశారు. నిమజ్జనానికే వినాయక విగ్రహాలు తరలి వెళ్లే మార్గంలో ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేలా పోలీసు సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించారు. పోచమ్మ చెరువు వద్ద గజ ఈత గాళ్ళ సహాయంతో వినాయక విగ్రహాలను క్రేన్ల సహాయంతో చెరువులో నిమజ్జనం చేసేందుకు చేసినఏర్పాట్లు అందర్నీ ఆకర్షించాయి శుక్రవారం ఉదయం నుండే బారులు తీరిన గణనాథులు చెరువులో నిమజ్జనానికై తరలి వెళ్లే క్రమంలో మండప నిర్వహకులు సంబంధిత భక్తజనుల భక్తుల కోలాటాలు నృత్యాలు అందర్నీ అలరించాయి. నిమజ్జనం ఉత్సవాలను పర్యవేక్షించేందుకు సబ్ కలెక్టర్ మనోజ్ ప్రత్యేక చొరవ తీసుకొని మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ తో పాటు తహసిల్దార్ ఎల్ కృష్ణ లను అగ్నిమాపక సిబ్బందిని ఏర్పాటు చేసి నిరంతరం పరిశీలించారు.

# అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన దీపంతో సమాజాన్ని సంస్కరించే ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని

- మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /5 సెప్టెంబర్/ అక్షరం న్యూస్ :
ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సమాజం లో ఎంత గొప్ప స్థానం లో ఉన్న, వారంతా ఒకప్పుడు ఓనమాలు నేర్చుకున్నది ఉపాధ్యాయుల వద్దనే అని, మీరు నేడు ఉన్న స్థాయి వారు ఇచ్చిన వరమేనని, కనుక మీరు ఎంత ఉన్నత స్థానంలో ఉన్న. ఉపాధ్యాయులను మాత్రం గౌరవించడం మరువరాదని కోరారు. నేడు విద్య వ్యాపార వస్తువు గా మారిపోయిందని ఉపాధ్యా వృత్తి అంటే గౌరవం లేకుండా పోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను సదా గౌరవం భావం తో చూస్తూ వారి వద్ద జ్ఞానాన్ని అర్థించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి దేశ సేవ చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల ఔన్నత్యాన్ని కీర్తిస్తూ తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో చేసిన ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలు, నాటికలు అలరించాయి. ఆతరువాత విద్యార్థులు తమ తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, లక్ష్మీ ప్రసన్న, నసరత్ సరస్వతీ, సల్మా, విజయ లక్ష్మి, జేఫీషా, ఖాజా, అనితా తదితరులు పాల్గొన్నారు.

# ఓదెలలో ఘనంగా కోదండరాం జన్మదిన వేడుకలు



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 05
(అక్షరం న్యూస్) ఓదెల మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమనాయకుడు ప్రొఫెసర్ కోదండరాం సర్ జన్మ దిన వేడుకలను తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని సబ్బండ వర్గాలను ఏకం చేసిన గొప్ప ఉద్యమకారుడు కోదండరాం అని అయన చేసిన పోరాటాలను గుర్తు చేసుకుంటూ నాడు ఒక్క పిలుపు ఇచ్చిన సందర్భంగా పోరాడిన తీరు గుర్తు చేసుకుంటూ ఉద్యమకారులు కన్నీటి పర్యంతం అవ్వడం జరిగింది అని అన్నారు భవిష్యత్తు లో ఉద్యమకారులకు భరోసాగా నిలబడాలని , తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం నాయ్యం చేయాలని కోరారు...ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆర్ఎంపి పిఎంపి జిల్లా అధ్యక్షులు ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారుల జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్ గ్రామ అధ్యక్షులు కందుల అశోక్ పటేల్ గట్టు సమ్మయ్య గడిగొప్పుల సంతోష్ వాసం రమేష్ నూతి శంకర్ నేదురు మల్లేష్ గుండేటి సాయిలు తిరుపతి రామినేని కుమారస్వామి ఇట్ట వేనా ఎల్లయ్య వేల్పుల కుమార్ యాదవ్ ఎంబడి కొమురయ్య తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు...

## లక్కీడ్రాలో వినాయకుడి లడ్డూను గెలుచుకున్న పోత్కపల్లి పోలీస్ రజిత



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 05(అక్షరం న్యూస్) పోత్కపల్లి

కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రజిత హైదరాబాద్: నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్న. సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లో లక్కీ డ్రాలు, లడ్డూ వేలంపాటలు ఆకట్టుకుంటున్నాయి. తాజాగా, ఓ గణేష్ మండపంలో జరిగిన లక్కీ డ్రాలో వినాయకుడి లడ్డూను గెలుచుకుని కానిస్టేబుల్ రజిత వార్తల్లో నిలిచారు.నిన్న రాత్రి జరిగిన లక్కీ డ్రాలో రజిత పేరు రావడంతో ఆనందం వ్యక్తం చేశారు. వినాయకుడి లడ్డూను తాను గెలుచుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని ఆమె తెలిపారు. విధి నిర్వహణలో బిజీగా ఉన్నప్పటికీ, ఇలాంటి పండుగలు తమకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తాయని రజిత పేర్కొన్నారు. ఆమె గెలుచుకున్న లడ్డూను కుటుంబ సభ్యులతో, స్నేహితులతో పంచుకుంటానని చెప్పారు.ఈ సంఘటనతో మండపం నిర్వాహకులు, స్థానికులు రజితను అభినందించారు. ఈ విధంగా వినాయక ఉత్సవాల్లో లక్కీ డ్రాలు, ఇతర పోటీలు ప్రజలకు మరింత ఆనందాన్ని పంచుతున్నాయి.

## ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారిని కి సన్మానం

- ప్రతి విద్యార్థి జీవితానికి మార్గదర్శకులు ఉపాధ్యాయులు-ట్రస్ట్ చైర్మెన్ కొప్పుల మురళి



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్ :

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారిని రమాదేవిని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని అని అన్నారు. అలాగే ఆదియుగం నుంచి ఆధునికయుగం వరకు ఆయనే రుషి,జీవన వికాసానికి నిచ్చెన వేసే అక్షర కార్మికులు ఉపాధ్యాయులు అని అన్నారు.సమాజ దేవాలయానికి నిజమైన రక్షకుడు, మనందరికీ విద్యా బుద్ధులు నేర్పే గురువు ఉపాధ్యాయులు అని అన్నారు. అందుకే మన సమాజంలో అమ్మానాన్నల తర్వాత ప్రతి మనిషి జీవితం లో గొప్ప స్థానం గురువులకు ఉంటుందని అన్నారు.శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశు వుకు నడక నేర్పే నాన్న రెండో గురువు. ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు. అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు.ఈ కార్యక్రమంలో లో ట్రస్ట్ నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, బి సాయి కుమార్, బాబాజీ పాల్గొన్నారు.

## ద్రాచలాన్ని గ్రీన్ భద్రాద్రిగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రిదే



డా. తెల్లం వెంకట్రావు భద్రాచలం శాసనసభ్యులు

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్: గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో భద్రాచలం ఎం.ఎల్.ఎ.క్యాంప్ ఆఫీస్ నందు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ, ఒకప్పుడు చెట్లు నరికివేతకు గురై భద్రాచలం కాంక్రీట్ జంగిల్ గా మారిపోయిందని, గ్రీన్ భద్రాద్రి వారు గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరం పెద్ద మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ నేడు భద్రాచలాన్ని పచ్చని భద్రాద్రిగా మార్చారనిర్చిన ఘనత గ్రీన్ భద్రాద్రిదేనని, భద్రాచల పట్టణ ప్రజలకు, సీతారాముల దర్శనార్థం విచ్చేయు భక్తులకు చల్లటి మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించిన ఘనత గ్రీన్ భద్రాద్రిదేనని, భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని, భద్రాచలాన్ని మనందరం కలిసి సుందర భద్రాద్రిగా మారుద్దామని, మా యొక్క సహాయ సహకారాలు గ్రీన్ భద్రాద్రికి ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టే లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, కోశాధికారి పూసం రవికుమారి, గ్రీన్ భద్రాద్రి ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, భోణాల నాగ సూర్యనారాయణ, కామిశెట్టి కృష్ణార్జునరావు, భీమవరపు వెంకట రెడ్డి, ఉప్పాడ రాం ప్రసాద్ రెడ్డి, రామరాజు, రత్నం రమాకాంత్, నవాబ్, బండారు నాగేశ్వరరావు, చింతిర్యాల రవికుమార్, నర్రా రాము, కేతినేని లలిత, గంగా భారతి, బేగం స్టార్ ఫ్లెక్స్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యావనరుల కేంద్రం, భద్రాచలం మండలం నందు ఘనంగా గురుపూజోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 5 /అక్షరం న్యూస్: ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవ వేడుకలు మండల విద్యావనరుల కేంద్రం, భద్రాచలం మండలం నందు మండల విద్యాశాఖ అధికారి టి. రమ అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గౌరవ భద్రాచల శాసనసభ్యులు శ్రీ డాక్టర్ తెల్ల%శీ% వెంకట్రావు మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకు వచ్చిన మహనీయుడు సర్వేపల్లి అని కొనియాడారు. సాధారణ ఉపాధ్యాయుని స్థానం నుండి అత్యున్నతమైనటువంటి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగిన మహనీయుడు సర్వేపల్లి అని ఉపాధ్యాయులందరూ వీరిని ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. తను డాక్టర్ గా ఉన్నత స్థితిలోకి రావడానికి తనకు చిన్ననాటి నుండి చదువు చెప్పిన ఉపాధ్యాయులని గుర్తుచేసుకొని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణ మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని, తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు మాత్రమే జ్ఞానాన్ని ఇవ్వగలిగిన స్థాయి కలిగిన వారని కొనియాడారు. భద్రాచలం మండలం విద్యాభివృద్ధిలో ముందు ఉంచడానికి ప్రయత్నిస్తున్న మండల విద్యాశాఖ అధికారి రమ యొక్క సేవలను కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారి రమ మాట్లాడుతూ భద్రాచలం మండలం అన్ని విద్యాపరమైన విషయాలలో ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నామని అభివృద్ధికి సహకరిస్తున్న గౌరవ శాసనసభ్యులకి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారికి ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే భద్రాచలం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించబడిన ఏడుగురు ఉపాధ్యాయులు శ్రీమతి బి.రమాదేవి, శ్రీ కె. పాపయ్య, శ్రీ ఏ. బ్రహ్మేశ్వర రావు, శ్రీ కె. కరుణ్ కుమార్, శ్రీ టి, ఏడుకొండలు, శ్రీ కె వి ఎస్ మూర్తి, శ్రీ జి జాన్సన్. లను గౌరవ శాసనసభ్యులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మజ, శ్రీనివాసరావు, టి ఎస్ యూ టి ఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్ , పి ఆర్ టి యూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనుకొండ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు మేరి శ్రీ , రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కాంతారావు, శ్రీనివాస్ రావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయులు, సీసీఓ బేబీ కుమారి, సిఆర్పిలు రామకృష్ణ,గోపి గార్లు పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతోను మరియు షీల్డ్ తోను ఘనంగా సత్కరించడం జరిగింది.

## లక్కిడ్రాలో పది కిలోల లడ్డు కైవసం చేసుకున్న నల్లగోని ప్రణయ్ కుమార్ గౌడ్..



ఓదెల/ పెద్దపల్లి సెప్టెంబర్ 05(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో లక్కీ డ్రా ద్వారా గణపతి లడ్డూను ఓ భక్తుడు సొంతం చేసుకున్నాడు. పోత్కపల్లి శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ కొత్త గుడిసెల్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నల్లగోని భవాని-వెంకటేష్ గౌడ్ తన కుమారుడు ప్రణయ్ కుమార్(చిన్నా) పేరుపై రూ.101 రూపాయలకు లక్కీ డ్రా వేశాడు. నవరాత్రులు పూజలు అందుకున్న స్వామివారి పది కిలో ల లడ్డును లక్కి డ్రా లో సొంతం చేసుకున్నాడు.విఘ్నేశ్వర యూత్ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానం చేయడం జరిగింది. లడ్డు రావడం పట్ల వెంకటేష్ గౌడ్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రజలందరికీ ఎల్లవేళలా స్వామివారి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## బాలయోగికి ఉత్తమ లెక్చరర్ అవార్డు




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్ : ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం తోటమల్ల బాలయోగికి ఉత్తమ లెక్చరర్ పురస్కారాన్ని అందజేసింది. స్థానిక టీఎస్ టూరిజం కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు బాలయోగిని రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీమతి వరలక్ష్మి గారి ఆధ్వర్యంలో రోటరీ కార్యవర్గం ఘనంగా సన్మానించింది. బాలయోగి ప్రస్తుతం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో హిస్టరీ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. గతంలో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10 ఏళ్ల పాటు హిస్టరీ / సివిక్స్ లెక్చరర్ గా, భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5 ఏళ్ల పాటు హిస్టరీ లెక్చరర్ గా, భద్రాచలం మదర్ థెరిస్సా డిగ్రీ కళాశాలలో ఐదేళ్లపాటు లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా పని చేశారు. దాదాపు పాతికేళ్ల పాటు విద్యారంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను తోటమల్ల బాలయోగికి ఈ పురస్కారం లభించింది. తన అపార అనుభవంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు విద్యాలయాల ప్రగతికి కూడా బాలయోగి విశేషమైన సేవలు అందించారు. బాలయోగి ప్రత్యేక అవార్డు పట్ల భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ. పద్మావతి, కళాశాల టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు ఈ సందర్భంగా అభినందించారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల గణపతి నిమజ్జనం అట్టహాసంగా సాగింది

- పాఠశాల విద్యార్థుల దేవుళ్ళ వేషదరణ భక్తులను ఆకర్షించింది.



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్05/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలోఎంతో అట్టహాసంగా కోలాహలంగా గణపతి నిమజ్జనం చేశారు. ఈ వేడుకలలో శివుడు, పార్వతి, వినాయకుడు, అయ్యప్ప స్వామి, కార్తికేయ వేషధారణలు పట్టణవాసులను ఎంతో అలరించినవి. పాఠశాల నుండి ఊరేగింపుగా పట్టణంలోని పురవీరుల గుండా చిన్నారులు కోలాటం, చిరుతలైన, యోగ చాప్ ప్రదర్శనతో శోభయాత్ర తో నాయిని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ నిమజ్జన వేడుకల్లో పాఠశాల సమితి కార్యదర్శి ఆకుల రాజేందర్, ప్రబంధకారిణి అధ్యక్షులు శీలం శ్రీనివాస్, కార్యదర్శి దాసరి రవీందర్, సభ్యులు గర్రెపల్లి నిరుపారాణి, కేతపల్లి మాధవ రెడ్డి, ఎక్కటి రఘోత్తం రెడ్డి , కురిమిళ్ల అశోక్ , శివకుమార్, విగ్రహదాత గర్రెపల్లి అజయ్ కుమార్, పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, ఆచార్య బృందము పోషకులు, విద్యార్థిని విద్యార్థులు నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు..



పెద్దపల్లి టౌన్ సెప్టెంబర్ 5 అక్షరం న్యూస్‌బీ

స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని అమర్ నగర్ చౌరస్తా వద్ద గల సర్వేపల్లి విగ్రహానికి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఉపాధ్యాయులతో మరియు స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్ లో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి స్వర్గీయ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని వివరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి మరియు ఉపాధ్యాయులకు అందిస్తున్న సేవలను గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు ప్రజలకు తెలిపారు.ఈ సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే విజయరమణ రావు గారి ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. తదుపరి ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులకు గౌరవ ఎమ్మెల్యే గారు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెసిడెన్షియల్ టీచర్స్ సంఘం సభ్యులు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## వేలంపాటలో లడ్డూల సొంతం



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరి ధిలో గల 5వ వార్డ్ గండిమాసానిపేట్ లో రెండు వినాయకుల వద్ద తొమ్మిది రోజులు గా పూజింపబడ్డ వినాయకునిచేతిలో లడ్డు లను వేలంపాటలో భారత్ యూత్ గణేష్ మండలి వినాయకుని లడ్డు కేతన్ గౌడ్ 4 7 100 రూపాయలకు వేలంపాటలో దక్కిం చుకున్నారు అలాగే శ్రీ చైతన్య యూత్ గణే ష్ మండలి వినాయకుని లడ్డును బోనగిరి గణేష్(పండు) 43,116రూపాయలకు ద క్కించుకున్నారు వేలంపాటలో లడ్డు దక్కిం చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు ఆ భగవంతుడే ఇంటికి లడ్డూ రూపంలో వ స్తున్నట్లుగా ఉందని అన్నారు సహకరిం చిన గ్రామ పెద్దలకు యూత్ సభ్యులకు కృ తజ్ఞతలు తెలిపారు

## ఘనంగా వినాయక నిమజ్జన కార్యక్రమం

- **నిమజ్జనం చేసే ప్రాంతంలో దీపాల అలంకరణ భక్తులను ఆకర్షించాయి.**
- **నిమజ్జనంలో పాల్గొన్న తహశీల్దార్, టౌన్ సీఐ, మున్సిపాలిటీ కమిషనర్**



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణ పరిధిలో అన్ని వార్డులలో ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని మండల తహశీల్దార్, పట్టణ సీఐ, మున్సిపాలిటీ కమిషనర్ ప్రారంభించి నాయిని చెరువులో వినయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9 రోజులు ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు అందుకొని కొలువుతీరిన గణనాథులను శుక్రవారం రోజున పురవీధులకుండా కళాకారుల నృత్యాలతో కోలాటాలతో ఎంతో భక్తి శ్రద్ధలతో తీసుకొని నిమజ్జనానికి వస్తున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మున్సిపాలిటీ, పోలీస్ శాఖ, రెవెన్యూ సిబ్బంది, సమన్వయంతో పనిచేసి భక్తులకు, ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్టు వారు తెలిపారు. అవసరమైన చోట భారీ గేట్లు పోలీస్ శాఖ వారు ఏర్పాటు చేశ్వారని, నాయిని చెరువుకు ఊరేగింపుగా వచ్చే గణనాథుల యాత్రలో భక్తులకు మంచినీరు లైటింగ్ సౌకర్యాలను కల్పించామని తెలిపారు. నిమజ్జనం చేసే నాయిని చెరువు దగ్గర ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాట్లు చేశారు. అత్యవసరం కోసం ఫైర్ సిబ్బంది వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ వెంకట్ రెడ్డి, పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్, మున్సిపాలిటీ కమిషనర్ మమ్మద్ ఆయాజ్, ఆర్ ఐ శంకరయ్య, రెవెన్యూ అధికారులు సిబ్బంది, పోలీసు అధికారులు , మున్సిపాలిటీ సానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## తొట్టెలకార్యక్రమానికిహాజరైన నాయకులు



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 5/ అక్షరం న్యూస్:

ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని తిమ్మారెడ్డి గ్రామానికి చెందిన సిహెచ్ ప్రభాకర్ రెడ్డి మనవడి తొట్టెల కార్యక్రమం శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని జి ఎస్ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వ హించారు ఈ కార్యక్రమానికి మాజీ మున్సి పల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్ రా మ్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి త ల్లిదండ్రులకు కుటుంబ సభ్యులకు శుభా కాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ జెడ్పీటిసి సామెల్ తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి సొసైటీ డైరె క్టర్ సుఖేందర్ రెడ్డి అశోక్ రెడ్డి బోండ్ల సా యిలు ఉన్నారు

## అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొ న్న కురుమ సాయిబాబా



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 5/ అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రం లోని హిందూ సేన గణేష్ మండలి ఆధ్వ ర్యంలో శుక్రవారం అన్న ప్రసాద వితరణ కా ర్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమా నికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కు రుమ సాయిబాబా హాజరై అన్నప్రసాద వి తరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అ భినందించారు ఈ సందర్భంగా కురుమ సాయిబాబాను హిందూ సేన గణేష్ మం డలి సభ్యులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు యూత్ స భ్యులు తదితరులు పాల్గొన్నారు

## విహారయాత్రలా కొనసాగిన ముఖ్యమంత్రి పర్యటన

- **200 కోట్ల నిధులు మంజూరు చేస్తారేమో అనుకున్నాం**
- **2 పైసలు కూడా ఇవ్వలేదు**
- **రైతులంటే అంత చులకనా**
- **ఎల్లారెడ్డిమాజీఎమ్మెల్యే: జాజాలసురేందర్**



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/ సెప్టెంబర్ 5/ అక్షరంన్యూస్: వరదలతో సర్వంకోల్పోయి ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉంటేముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కలిసి వి హారయాత్రకు వచ్చినట్టు వచ్చివెళ్లపోయా రని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సు రేందర్ ఎద్దేవా చేశారు శుక్రవారం ఆయన హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో మాట్లాడుతూ ప్రజలు రైతులు ముఖ్యమం త్రి పర్యటనపై ఎంతో ఆశలు పెట్టుకున్నార ని కనీసం200 కోట్లయినా మంజూరు చేస్తా రని ఆశించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం 2 పైసలు కూడా ఇవ్వకుండానే వె ళ్లిపోయారని అన్నారు పంటనష్టం జరిగిన ప్రాంతాల్లో కనీసం తిరగలేదని 19530 ఎక రాల్లో పంట నష్టం జరిగినా సరిగా స్పందిం చలేదని పేర్కొన్నారు సమీక్షల పేరుతో కాల యాపన చేయకుండా సత్వర పరిష్కార చ ర్యలు చేపట్టాలనిసూచించారురైతులు 20 వేల ఎకరాల్లో పంట నష్టపోతే 10బి15 లక్ష లతో నిర్మించిన లింగంపేట బ్రిడ్జిని చూసి వె ళ్లిపోవడంతో రైతులపై ముఖ్యమంత్రికి ఉ న్న ప్రేమబయటపడిందనిఎద్దేవా చేశారుఎ ల్లారెడ్డి నియోజకవర్గ రైతులంటే ముఖ్య మంత్రికి అంత చులకనా అని ప్రశ్నించారు బిఆర్ఎస్ హయాంలోవరద నష్టం జరిగితే కేసీఆర్ ఆయా ప్రాంతాలను వెంటనే సంద ర్శించి తక్షణమే నష్టపరిహారాన్ని అందజే సే వారని గుర్తు చేశారు రాష్ట్ర ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి మాత్రం సమీక్షల పేరుతో కా లయాపన చేస్తున్నారని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు రైతులు నష్టపోయిన 195 30 ఎకరాలకు వెంటనే నష్టపరిహారాన్ని ప్ర కటించాలని ఆయన డిమాండ్ చేశారు

## ఎన్టిపిసి లో ఘనంగా కేరళ ఓనం పండుగ వేడుకలు



జ్యోతి నగర్ ఎన్ టి పి సి సెప్టెంబర్ 5 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

కేరళ సాంప్రదాయ పద్ధతులో ఓనం పండుగ వేడుకలను ఎన్టిపిసి లో అత్యంత వివాహంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శుక్రవారం ఉదయం ఎన్టీపీసీ పర్మనెంట్ టౌన్ షిప్ అనంతశక్తి గెస్ట్ హౌస్ లో ఇండియన్ కాఫీ హౌస్( ఐ సి హెచ్) కేరళ సిబ్బంది ఆధ్వర్యంలో జరిగిన ఓనం వేడుకలకు ఎన్ టి పి సి, ఈ డి చందన్ కుమార్ సమంత ముఖ్యఅతిథిగా పాల్గొని ఓనం ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేరళ రాష్ట్రానికి చెందిన ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే ఓనం పండుగ ప్రత్యేకతను వివరించారు సంస్కృతి సంప్రదాయాలతో జరిగే ఓనం పండుగ సందర్భంగా కేరళ ప్రజలు తమ ఇళ్ళ ముందు రంగుల పూలతో అలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో పూజిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో పలు విభాగాల జీఎంలతోపాటు హెచ్ఆర్ఏజియం విజయ్ కుమార్ సిక్ దర్, ఐ సి హెచ్ కేరళ సిబ్బంది కార్తికేయన్ అనూఫ్ సందీప్ అఖిల్ పాల్గొన్నారు, అదే విధంగా గోదావరి భవన్, జ్యోతిభవన్ లో ఓనం పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు

## హుజురాబాద్‌లో కోతుల బీభత్సం

- **ప్రజల్లో తీవ్ర భయాందోళన అధికారుల వెంటనే చర్యలు తీసుకోవాలి.**



కరీంనగర్/హుజురాబాద్/సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్:

హుజురాబాద్ పట్టణంలోని పోచమ్మవాడలో కోతుల బీభత్సం మళ్లీ ప్రదర్శన ఇచ్చింది. తాళ్లపల్లి సారయ్య అనే వ్యక్తిపై కోతులు దాడి చేసి తీవ్రంగా గాయపర్చిన ఘటన స్థానికుల్లో భయాందోళనకు గురిచేసింది.గతంలో కూడా ఇలాంటి దాడులు అనేకసార్లు జరిగి పలువురు గాయపడ్డారు, కొందరు ప్రాణాలు కూడా కోల్పోయారు.అయినప్పటికీ అధికార యంత్రాంగం ఇప్పటివరకు ఎటువంటి కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీస్తోంది.ప్రతి రోజు కోతుల భయం మధ్యనే జీవించాల్సి వస్తోంది. పిల్లలు, వృద్ధులు బయటకు రావడానికి కూడా భయపడుతున్నారని స్థానికులు వేదన వ్యక్తం చేస్తున్నారు.కోతుల బీభత్సాన్ని అరికట్టే చర్యలు స్థానిక అధికారులు వెంటనే తీసుకోవాలని హుజురాబాద్ ప్రజలు కోరుతున్నారు.

## ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 05: ప్రధాని నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీఎస్టీ సం స్కరణలకు కృతజ్ఞతగా మండల కేంద్రంలో బీజేపీ నాయకులు శుక్రవారం మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సం దర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ జీఎస్టీని నాలుగు శ్లాబ్ల నుండి రెండు శాబ్లకు కుదించడంతో నిత్యావసర ధరలు తగ్గనున్నాయని, దీంతో పేద, మధ్య తరగతి ప్రజలకు గణనీయంగా ఊరట కలుగనుందని అన్నారు. కార్యక్రమంలో బీజేపీమండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్, సీనియర్ నాయకులు కల్వగూరి ప్రభాకర్, కావటి ముత్యాలు, బీజేవైయం నాయకుడు ద్యావర రాజు అయిలోని అంజిరెడ్డి, దుకిరె మహేందర్, అఖిల్, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనంకు బయలుదేరిన గణనాధులు



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )సెప్టెంబరు 05: గణపతి మోప్ప మోరియా నినాదాలు ఒకే రంగు దుస్తులు ధరించిన మహిళల కోలాటాల మధ్య చిన్నా పెద్దా చిందులతో శుక్రవారం సాయంత్రం రఘునాథపల్లి మండల కేంద్రం ఆధ్యాత్మికతతో కూడిన జనసాగరంగా మారింది. చవితి రోజు మండపాల్లో కొలువు దీరి... నవరాత్రోత్సవాలలో భాగంగా తొమ్మిది రోజుల పాటు హజలు అందుకున్న బొజ్జ గణపయ్య శుక్రవారం సాయంత్రం నిమజ్జనానికి బయలుదేరగా.. భక్తిపారవశ్యం వెల్లువిరిసింది..భక్తి శ్రద్ధల మధ్య ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో ఏర్పాటు చేసిన గణనాధుడితో పాటు మండల కేంద్రంలో వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన గణనాధులను గంగమ్మ ఒడికి చేర్చారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కూరెల్లి ఉపేందర్, పోకల శివకుమార్, చిరంజీవి, పడకంటి రవిందర్, శ్యాంశెట్టి శంకరయ్య, గందె రవి. గందె లిరిల్ కుమార్, బెల్దే శ్రీనివాస్, వెంకటరమణ, బచ్చు శ్రీనివాస్ శ్రావణ్ కుమార్, సోమేశ్వర్, శేషాద్రి, మాజీ ఉప సర్పంచ్ యాద రాములు, డాక్టర్ లక్ష్మణ్, అడ్డూరి శ్రీనివాస్, కందుల సురేందర్, తాళ్లపల్లి ప్రభాకర్, కందుల రంజిత్, సాయిరాజ్, మహేందర్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణేశుని నిమజ్జన కార్యక్రమం



కరీంనగర్/జమ్మికుంట/సెప్టెంబర్ 05/అక్షరం న్యూస్:

జమ్మికుంట పట్టణంలోని 24 వ వార్డులో గణేష్ నగర్ రాజేష్ ఠాగూర్, రాకేష్ ఠాగూర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రులు ముగించుకున్న గణేష్ విగ్రహాన్ని ఊరేగింపుగా పురవీధుల గుండా తీసుకెళ్లి ఘనంగా నాయిని చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాయిని రవి, మున్సిపాలిటీ సిబ్బంది బిజెపి నాయకులు మోత స్వామి, ఇటుకల స్వరూప, రాకేష్ ఠాగూర్, ఠాకూర్ దేవా,కొండ్లే నాగేష్, రవి, తిరుపతి, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609